


గురువారం 16 -10-2025 | పేజీలు: 16


# జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళ

- డ్రైవింగ్ లైసెన్స్ మేళకు యువతకు ఆహ్వానం.
- మొదటి విడతగా 5 మండలాల యువత, ప్రజలు ఈ నెల 18 వరకు వివరాలను పోలీస్ స్టేషన్ నందు నమోదు చేసుకోవాలి
- వాహన నియమ నిబంధనలు పాటించేలా చర్యలు.
- బజార్హత్నూర్, నార్నూర్, గాదిగూడ, సిరికొండ,బీంపూర్ మండలాల యువతకు మొదటి విడతలో సదవకాశం.
- ఆధార్ కార్డు, టెన్త్ క్లాస్ మెమో లేదా అడ్రస్ ప్రూఫ్ జిరాక్సును పోలీస్ స్టేషన్ నందు అందజేయాలి.
- ఆన్లైన్ నందు లేదా మీసేవ సెంటర్లలో రుసుములు చెల్లించాలి.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

2లో

# డాక్యుమెంట్లు పరిశీలించి కొనుగోలు చేసిన భూములను వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

- ఇటీవల జరిగిన భూ అక్రమా లు వాస్తవమే
- భూముల కొనుగోలుకు ముం దు ఆ భూముల వివరాలు పరిశీలించాలి
- అదిలాబాద్ అర్బన్ తహసిల్దా ర్ వెల్లడి
- ఈడి అటాచ్మెంట్ భూముల అ కమాలపై అధికారుల వివరణ

5లో



10లో

# బహుముఖ విస్తరణతోనే సింగరేణికి మరో వందేళ్ల భవిష్యత్

- 100 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాలు సాధనపై మేధోమథనం
- సింగరేణి సుస్థిర భవిష్యత్‌కు విలువైన సూచనలు చేసిన విశ్రాంత ఉన్నతాధికారులు, హాజరైన సంస్థ సీఎండీ, డైరెక్టర్లు



# ఆదివాసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- గుబిడి గ్రామంలో గుస్సాడీ సంబరాలు
- దండారి వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ
- ఆదివాసీలు సంస్కృతి, సాంప్ర దాయాలను భావితరాలకు తె లియజేసేలా వేడుకలను నిర్వ హించాలి
- ఆదివాసీల అభివృద్ధికి విద్య పై ప్రాధాన్యతను కేటాయించా లని సూచన
- పిల్లలకు చదువు పట్ల ఆసక్తిని పెంచేలా తల్లిదండ్రులు ప్రవర్తిం చాలి
- వైద్య సమస్యలకు వైద్యులను సంప్రదించి ప్రభుత్వ, ప్రైవేటు చికిత్సలను తీసుకోవాలి
- మంత్రాలను, తంత్రాలను, బా బాలను నమ్మవద్దని సూచన
- ఆదివాసీలతో మమేకమై సా మూహిక భోజన కార్యక్రమం
- జిల్లా పోలీసులు ఎల్లవేళలా సహాయ సహకారాలు అంది స్తారని హామీ

2లో



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి)**

ఆదివాసీలు ఆరాధ్యంగా కొలి చే సంస్కృతి సాంప్రదా యాల కు నిలువెత్తు నిదర్శనం దండా రి ఉత్సవాలు. జిల్లావ్యాప్తంగా దీపావళి పండుగ సందర్భంగా ఆదివాసీలు నిర్వహించే దండా రి ఉత్సవాలలో భాగంగా బుధ వారం భీంపూర్ మండలం భగ వాన్పూర్, గుబిడి గ్రామాలలో నిర్వహించిన దండారి కార్యక్ర మానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

# నేషనల్‌కు దూసుకెళ్లిన డిఏవి విద్యార్థినులు నితిక్ష-పూర్వ

**కాగజ్‌నగర్ రూరల్: అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):** కాగజ్‌నగర్‌లోని డిఏవి లక్ష్మీపత్ సింగానియా పబ్లిక్ స్కూల్ విద్యార్థినులు జి. పూర్వా, వంగరి.నితిక్ష రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో విజయం సాధించి నేషనల్ స్థాయికి ఎంపికయ్యారు. హైదరాబాద్ లో జరిగిన డిఏవి రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో యూ-14 బాలికల విభాగంలో 32-34 కిలోల, 48%-%50 కిలోల బరువు కేటగిరీలలో పోటీ పడి అద్భుత ప్రతిభ కనబర్చారు. విద్యార్థినుల ఈ విజయంపై పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, క్రీడా విభాగం ఇన్‌చార్జ్ మరియు అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## విద్యార్థుల భవిష్యత్తును దృష్టి లో ఉంచుకుని సిబ్బంది విధు లకు హాజరు కావాలి

- ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా




**ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 15,( ప్రజా జ్యోతి):** విద్యార్థుల సంక్షేమం, భవిష్య త్తును దృష్టిలో ఉంచుకొని సిబ్బంది తక్షణమే విధులకు హాజరు కావాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. గిరి జన సంక్షేమ వసతి గృహాల లో పార్ట్ టైం/ దినసరి వేతనం తో పని చేస్తున్న 220 మంది సమ్మెలో పాల్గొన్న నేపథ్యంలో వారి 3 నెలల వేతనాన్ని వారి ఖాతాలలో జమ చేయడం జరి గిందని తెలిపారు. దసరా సెల వుల అనంతరం ఈ నెల 4వ తేదీన పాఠశాలలు పున: ప్రా రంభం అయినందున సిబ్బంది విధులకు హాజరు కాకపోవడం తో విద్యార్థులకు వంట, పరిశు భ్రత, విద్యార్థుల సంక్షేమం దృ ష్ట్యా తాత్కాలికంగా బయట వ్యక్తులు పని చేయడం జరుగు తుందని తెలిపారు. కొంతమం ది కార్మికులకు తమ జీతాలు చెల్లించిన తర్వాత కూడా ముందస్తు అనుమతి లేకుం డా, ఉన్నతాధికారులకు ఎలాం టి సమాచారం అందించ కుం డా సమ్మెలో కొనసాగుతున్నార ని, సిబ్బంది విధుల నుండి తొ లగింపబడలేదని, ముందస్తు అనుమతి తీసుకోకుండా విధు లలోకి అనుమతించవద్దని మాత్రమే తెలియజేయడం జరి గిందని తెలిపారు. ఆదిలాబా ద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాల లోని సిబ్బంది విధులు నిర్వహి స్తున్నందున విద్యార్థుల భవి ష్యత్తును దృష్టిలో ఉంచుకొని అనుమతి తీసుకుని విధులకు హాజరు కావాలని తెలిపారు.

## ఆదివాసీలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి



ఐపీఎస్ ముఖ్య అతిథిగా, ఆదివాసీలతో మమేకమై పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి గ్రామ ప్రజలు సాం ప్రదాయ డప్పు వాయిద్యాల నడుమ గుస్సాడి నృత్యాల న డుమ సాదరంగా ఆహ్వానాన్ని పలికారు. తదుపరి సాంప్రదా య నృత్యాలను ప్రదర్శించి జి ల్లా పోలీసు అధికారులతో కలి సి ఆదివాసీలు, గ్రామ పెద్దలు యువత సామూహిక భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ ఆదివాసీలది ప్రపంచం లోనే అత్యంత విభిన్న సంస్కృ తి కలిగిన సాంప్రదాయమని పేర్కొన్నారు. తన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడు కుంటూ ఉన్నత విద్యను అభ్య సించి భావితరాలకు తమ సాంప్రదాయాలను తెలియజేసే విధంగా అభివృద్ధిని సాధించా లని సూచించారు. అన్ని రంగా ల్లో అభివృద్ధి సాధిస్తూ విద్య, ఉపాధి వ్యవసాయం రంగాల లో ఉన్నత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించా రు. ముఖ్యంగా యువతకు, పిల్లలకు చదువు పట్ల ప్రాధా న్యతను తెలియజేసి విద్యకు మొదటి ప్రాధాన్యతను కేటా యించాలని తెలియజేశారు. తల్లిదండ్రులు యువతను విద్యార్థులను ఉన్నత చదువు ల అభ్యసించేలా ప్రోత్సహం చాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండా లని గంజాయి లాంటి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జిల్లా పోలీసులతో కలిసి పోరాడాల ని సూచించారు. ముఖ్యంగా ఎలాంటి వైద్య సమస్యలు ఉ న్న వైద్య రంగాన్ని సంప్రదించా లని ప్రభుత్వ ప్రైవేటు వైద్యుల ను సంప్రదించి చికిత్సలను తీసుకోవాలని, ఎలాంటి బాబా లను మంత్రాలను తంత్రాలను నమ్మవద్దని సూచించారు. త దుపరి గ్రామ సమస్యలు తెలి యజేసిన ప్రజలు వారికి సం బంధిత అధికారుల ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని హామీ ఇచ్చారు. అదేవిధంగా జిల్లా పోలీసుల తరఫున 24 గంటలు ఇలాంటి అత్యవసర సమయంలోనైనా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, జైనథ్ సిఐ జి శ్రావ ణ్, భీంపూర్ ఎస్ఐ విక్రమ్ సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.

## డ్రోన్ కెమెరా సాంకేతిక విధానాన్ని వివరించిన జాం విద్యార్థిని



**సారంగాపూర్ అక్టోబర్ 15 ప్రజాజ్యోతి:** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జాం విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రం పై అవగాహన పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏటా దక్షిణ భారత సైన్స్ డ్రామాలు నిర్వహిస్తోందని జిల్లాస్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్ అక్టోబర్ 14 న జెడీఎన్ఆర్ పాఠశాల శాంతినగర్ నందు నిర్వహించరని పోటీలలో పాఠశాలకు చెందిన విద్యార్థినిలు స్మార్ట్ వ్యవసాయంపై డ్రామా ప్రదర్శించడం డ్రామాలో నూతన పద్ధతుల ద్వారా వ్యవసాయం చేసి అధిక దిగుబడిని ఎలా సాధించవచ్చని విద్యార్థినిలు డ్రోన్ సహాయంతో చక్కగా వివరించరని జిల్లా స్థాయి పోటీలో రెండవ బహుమతి సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ బి.సంగీత ఇతర ఉపాధ్యాయినీలు పాఠశాల సిబ్బంది అభినందించారు.



## గాలికుంటు వ్యాధి నివారణకు ఉచిత టీకాలు

- రైతులు సద్వినియోగం చేసు కోవాలి
- పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ గోవింద్ నాయక్

**ఇచ్చోడ రూరల్, అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి):** పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తగా ప్ర భుత్వం పశువులకు ఉచితం గా టీకాలు వేయడం జరుగు తుందని, ఈ అవకాశాన్ని పశు కాపరులు, రైతులు సద్విని యోగం చేసుకోవాలని ఇచ్చోడ పశువైద్యాధికారి డాక్టర్ గోవిం ద్ నాయక్ అన్నారు. బుధవా రం ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా ఇచ్చోడ మండలం లోని అడేగామా-బి గ్రామంలో పాడి పశువులకు, ఎడ్లకు ఉచి త గాలికుంటు నివారణ టీకా లు వేశారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డా క్టర్ గోవింద్ నాయక్ తో పాటు పశు వైద్య సహాయకురాలు సంధ్య, పశు వైద్య సిబ్బంది చంద్రశేఖర్,రమేష్ పాడి రైతు లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బర్కత్ పుర అంగన్వాడీలో పోషక మాసం



**ఖానాపూర్ అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి ) :** ఖానాపూర్ పట్టణంలోని బర్కత్పుర అంగన్వాడి కేంద్రంలో పోషణ మాస సమావేశం బుధవారం జరిగింది సూపర్వైజర్ శ్యామల ఆధ్వర్యంలో తల్లులు పిల్లలు కిశోర బాలికలు హాజరైనారు పోషకాల గూర్భిగర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తల పరిశు భ్రత ఆకుకూరల ప్రాముఖ్యత విటమిన్స్ ప్రతిరోజు అంగన్వాడి కేంద్రం లో భోజనం చేయాలని పిల్లలు అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని అన్నారు ఈ కార్యక్రమంలోఅంగన్వాడి టీచర్ వరలక్ష్మి సి ఓ స్రవంతిఆర్ పి శ్రీలత వి ఓ అధ్యక్షురాలు కవిత ఆయా పుష్పలత సుప్రియ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ హరి రావు చొరవతో చింతల్ చాంద గ్రామానికి బస్సు ప్రారంభం

**లక్ష్మణ చాంద, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):** రైతులు రోడ్ల పైన ధాన్యాన్ని పోసి తమ ధాన్యాన్ని వాహనాలు తొక్కకుండా దాని ప్రక్కన రాళ్లను పెట్టడంతో వచ్చి పోయే పెద్ద వాహనాలకు, చిన్న వాహనాలకు ఇబ్బందులు కాగా ఆర్టీసీ వారు బస్సులను చింతల్ చాంద గ్రామానికి గత మూడు రోజుల నుండి నిలిపివేయడంతో గ్రామస్తులు విడిసి సభ్యులు డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు దగ్గరకు వెళ్లి విషయాన్ని చెప్పి తమ గ్రామానికి బస్సు రావడంలేదని చెప్పడంతో శ్రీహరి రావు ఆర్టీసీ డిఎం పండరీకి ఫోన్ చేసి బస్సు నడపాలని చెప్పడంతో బస్సును పున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామస్తులు వీడిసి సభ్యులు పాల్గొన్నారు.

# బాధిత ఉపాధ్యాయ కుటుంబానికి పిఆర్టియు చేయూత

**అదిలాబాద్ టౌన్ అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి ):** ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం %ఖురా% వడ్డాడి లో పనిచేసిన కరీం అన్సారీ %ూూ% 15 రోజుల క్రితం అకాల మరణం చెందడం వలన బాధిత కుటుంబానికి ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ సంక్షేమ నిధి నుండి లక్ష రూపాయల చెక్కును బుధవారం వారి స్వగృహంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. కారుణ్య నియామకంలో భవిష్యత్తులో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనివార్య కారణాల వలన మరణించిన సందర్భంలో సంఘం పక్షాన వారి కుటుంబానికి అండగా ఉంటూ సంక్షేమ నిధి నుండి లక్ష రూపాయల చెక్కును అందిస్తున్నామని కష్ట కాలంలో ఉన్న కుటుంబానికి కొంత ఓదార్పు మరియు తోటి ఉపాధ్యాయుల సహకారం ఉంటుందనే ధీమా ఆ కుటుంబానికి కలిగిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి. యు ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ కుమార్,



జిల్లా గౌరవ అధ్యక్షులు డి.గోవర్ధన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చౌష్టె రాజు, ఆరె భాస్కర్, ఎస్. వినోద్ రెడ్డి, తాంసి మండల శాఖ అధ్యక్షులు జక్కుల రవి, ప్రధాన కార్యదర్శి తుల శ్రీనివాస్,వివిధ మండలాల అధ్యక్షులు ఏ.లక్ష్మణ్, జి. ప్రభాకర్, అంబరీష్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రావుత్ సురేష్, గౌరు ఈశ్వర్, రవీందర్ రెడ్డి, ఆర్. సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నిర్మల్ పోలీసింగ్ లో మహిళా మైలురాయి

**బ్లూ కోర్టు, డయల్ 100 కి సత్వర ప్రతి స్పందన**

**సైబర్ నేరాలపై పాఠశాలల్లో చైతన్య స్ఫూర్తి నింపిన నారీశక్తి**

**నిర్మల్, అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లాలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల నాయకత్వంలో ప్రతీ వారం లాగే ఈ వారం కూడా నారిశక్తి కార్యక్రమం మరింత ప్రభావవంతంగా కొనసాగింది. నిర్మల్ పోలీస్ శాఖ చేపడుతున్న ప్రతి బుధవారం నారిశక్తి కార్యక్రమంలో భాగంగా, ఈ వారం కూడా మహిళా పోలీస్ సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో పెట్రోలింగ్ డ్యూటీ తో పాటు వచ్చిన డయల్ 100 కాల్స్‌కు తక్షణమే స్పందించి బాధితుల సమస్యలను పరిష్కరించారు.వీటితో పాటు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి, గ్రామాల్లో ఉన్న పాఠశాలలను సందర్శించి పిల్లలకు సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు.మరియు ప్రజలకు ట్రాఫిక్ నియమాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలు, మద్యం తాగి వాహనాలు నడపడం హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల సంభవించే ప్రమాదాల గురించి వివరించారు.విలేజ్ పోలీసింగ్ లో భాగంగా మహిళా సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ పరిధి లోని ప్రతీ గ్రామాల్లో తిరుగుతూ కల్తీ కల్లు, గంజాయి వాడకం, అక్రమ రవాణా పై ప్రజలకు చైతన్యం కల్పించారు. అనంతరం నారీ శక్తులు వాహన తనిఖీలు చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.ఈ నారి శక్తి కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల మహిళా సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళ

**బజార్హత్నూర్,ప్రజా జ్యోతి 15 అక్టోబర్:** ఆదిలాబాద్ జిల్లాలో నిరుపేద యువతీ, యువకులు, ప్రజలు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు వాహన నియమ నిబంధనలు పాటించడానికి ప్రత్యేకంగా జిల్లా పోలీసు యంత్రాంగం తరపున మొదటి విడత 5 మండలాలలో మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నారు, ఈ సందర్భంగా 5 మండలాలు నార్నూర్, గాదిగూడ, బజార్హత్నూర్, సిరికొండ, బీంపూర్ లలో యువత, ప్రజలు తమ యొక్క ఆధార్ కార్డు మరియు అడ్రస్ ప్రూఫ్ లేదా టెన్త్ క్లాస్ మెమో జిరాక్సులను సంబంధిత పోలీసు స్టేషన్ల నందు అందించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వీరూ మొదటగా ఆన్లైన్ నందు లేదా. మీసేవ కేంద్రాల్లో లర్నింగ్ లైసెన్స్ కై 600 రూపాయల రుసుము చెల్లించవలసిందిగా ఉంటుందని, తదుపరి లర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ వచ్చిన తర్వాత నెల రోజుల నుండి ఆరు నెలల లోపు పర్మినెంట్ లైసెన్స్ కొరకు 1200 రూపాయల రుసుమును ప్రభుత్వానికి చెల్లించవలసింది ఉంటుందని తెలియజేశారు. ఈ మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళా ను ప్రజలు, యువత పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈనెల 18వ తారీకు వరకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యువత ప్రజలు వాహన నియమనిబంధనలు పాటించాలని ప్రమాదాలకు గురి కాకుండా లైసెన్సులు నియమాలు ఉపయోగపడతాయని సూచించారు.





# రైతు ఆత్మహత్యలా గోస పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

**బజార్హత్నూర్ ప్రజా జ్యోతి 15 అక్టోబర్:** బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని పైడిపల్లి విలాస్ అనే రైతు ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని రైతు ఆత్మహత్యల నివారణ కమిటీ మరియు రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న తో పాటు ఉత్తమ్ తో కలిసి ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబ వివరాలు మరియు తాను కౌలుకి తీసుకున్నా భూమిలో వేసిన పంటలకు అయినా ఖర్చుల వివరాలను నమోదు చేసుకోవడం జరిగింది. వాస్తవంగా గత రెండు మూడు సంవత్సరాల నుండి అధిక,అత్యల్ప వర్షపాతాలు నమోదు కావడంతో తాను ఆశించినంత పంట దిగుబడి రాలేదని మనోవేదనకు గురై తన ఇంటివద్దనే పురుగులమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ యొక్క కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన %+ూ% నంబర్ 194 ప్రకారంగా ఆరు లక్షల రూపాయల పరిహారం ఇచ్చి ఈ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే విదంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని అయన అన్నారు. కుటుంబ యజమానురాలికి నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలి. గ్రామీణ ప్రాంతాలల్లో వ్యవసాయశాఖవారు మరియు రెవెన్యూ సిబ్బంది కలిసి రైతు ఆత్మహత్యాలు జరుగకుండా అవగాహనా సదస్సులు నిర్వహించాలి. ప్రతి రైతుకి ఆర్థిక భరోసా కల్పించే విదంగా చిరు ధాన్యలపై, ఆకు కూరగాయల సాగును ప్రోత్సహించే విదంగా మరియు నెలసరి ఆదాయం 15,000 రూపాయలు ఉండే విదంగా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉందని సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ఇందులో పాల్గొన్నవారు శంకర్, ప్రమోద్ తో పాటు సంగెపు బొర్రన్న రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కంజర్ గ్రామంలో మహాలక్ష్మి ముత్యాలమ్మ విగ్రహాల అపహరణ

**ఆలయ సమీపంలో విసిరివేత**



**లక్ష్మణ చాంద, అక్టోబర్15 (ప్రజా జ్యోతి):** మండలంలోని కంజర్ గ్రామంలో గల మహాలక్ష్మి, ముత్యాలమ్మ ఆలయాలలో మంగళవారం రోజున అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులచే విగ్రహాల చోరీ జరిగిన సంఘటన బుధవారం ఉదయం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తులు ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్సై జి. శ్రీనివాస్ సంఘటన స్థలానికి వెళ్లి క్లూస్ టీంతో ధర్యాప్తు చేపట్టారు. అపహరించిన విగ్రహాలు ఆలయ సమీపంలో విసిరివేయగా వాటిని తీసుకొచ్చి భద్రపరిచారు. అపహరించిన విగ్రహాల విషయంలో గ్రామస్తులు ఆందోళన చెందారు. అలాగే ఆలయాలలో క్షుద్ర పూజలు జరిగినట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు నల్ల లక్ష్మారెడ్డి ఇతర గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులతో చర్చించి ఎస్సై శ్రీనివాస్ శాంత పరిచారు. ఐపిసి 380,457 సెక్షన్ లు మరియు భారత న్యాయ సంహిత 305,331(4) ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు మోహన్ రెడ్డి,విడిసి సభ్యులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# అప్పారావుపేటకు బస్సును నడపాలని ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతిపత్రం

సారంగాపూర్ అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి): గత సంవత్సరం నుండి నిర్మల్ నుండి అప్పారావుపేటకు రాత్రి 8:30 గంటల బస్సు సేవలు నిలిపివేయబడటం వల్ల, తండా ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు తీవ్రమైన ప్రయాణ ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు గురవుతున్నారు. ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణం చేయాల్సిన పరిస్థితి దాపురించిందని పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారానికి కోరుతూ, రాత్రి బస్సును మళ్లీ యథాతథంగా నడపాలనే అభ్యర్థనతో తండా గ్రామాల మాజీ సర్పంచులు నిర్మల్ డిపో మేనేజర్ కె. పండరి కు వినతిపత్రం అందజేశారు. ఈ వినతి కార్యక్రమంలో దుప్య తాండా మాజీ సర్పంచ్ జాదవ్ ప్రహ్లాద్, కుప్టి గ్రామ మాజీ సర్పంచ్ జాదవ్ కైలాష్, రాథోడ్ నారాయణ, పవర్ కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ నగర్ అంగన్వాడీలో పోషన మాస కార్యక్రమం



ఖానాపూర్ అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి ): సమగ్ర శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పోషన మాస కార్యక్రమంలో భాగంగా ఖానాపూర్ పట్టణంలోని శివాజీ నగర్ లో బుధవారం నిర్వహించారు గర్భిణీ స్త్రీలు బాలింతలు పౌష్టికమైన ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని అంగన్వాడీ టీచర్ కే విజయ అన్నారు ఈ సందర్భంగా గర్భిణీలకు శ్రీమంత కార్యక్రమాన్ని నిర్వహించి బాలింతలు గర్భిణీలు అంగన్వాడి కేంద్రాల్లో భోజనాలు నిర్వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో పిల్లలు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్ నిర్లక్ష్యం వృద్ధురాలు మృతి



సారంగాపూర్ అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి): సారంగాపూర్ మండల కేంద్రంలో ప్రైవేట్ స్కూల్ కు చెందిన బస్సు %ాజ% కాలనీలో స్కూల్ పిల్లలను దించి బస్సు వెనక్కి తీసుకొనే క్రమంలో బస్సు యొక్క డ్రైవర్ జాదవ్ అంకుష్ నిర్లక్ష్యముగా నడపడం వల్ల ఇంటి ముందు నిలబడి ఉన్న దేవి సాయమ్మ అనే వృద్ధురాలు బస్సు కింద పడడంతో తీవ్రంగా గాయాలు కాగా వెంటనే నిర్మల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కతరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సాయమ్మ మృతి కి కారణమైన బస్సు డ్రైవర్ జాదవ్ అంకుష్ పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు సజావుగా సాగాలి

- రాష్ట్ర మంత్రులు ఉత్తం కుమా ర్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రా వు





ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి): జిల్లాలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు సజావుగా సాగేందు కు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర మంత్రులు ఉత్తం కుమా ర్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు లు కలెక్టర్ లకు ఆదేశాలు జారీ చేశారు. బుధవారం ధాన్యం కొనుగోళ్ళ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రులు, ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి రామ కృ ష్ణ రావు, ఇతర ఉన్నతాధి కా రులతో కలిసి మంత్రులు ఉత్త మ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం సేకరణ ప్రక్రియపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రా ల నిర్వహణ సజావుగా జరగా లని మంత్రులు ఉత్తమ్ కుమా ర్, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా రికార్డు స్థాయిలో 66.50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ధాన్యం సా గు చేసినందున,148.30 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడులు చేతికందే అవకాశాలు ఉన్నా యన్నారు. ఇందులో 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సుమారు 8342 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 చొప్పున కనీస మద్దతు ధర చెల్లించడంతో పాటు, సన్న రకానికి రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 500 చొప్పున బోనస్ అందించనుందని తెలిపారు. బోనస్ అందిస్తున్నందున ఇతర రాష్ట్రాల నుండి కూడా సన్న ధాన్యం ఇక్కడికి తరలించి విక్రయించేందుకు పలువురు ప్రయత్నించే అవకాశాలు ఉన్నందున, పొరుగు ధాన్యం రాకుండా సరిహద్దు ప్రాంతాల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో పోలీసు శాఖ జిల్లా యంత్రాంగంతో సమన్వయము ఏర్పర్చుకుని సమర్థవంతంగా పని చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతుకు నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులతో ప్రారంభించాలని సూచించారు. రైతులు ధాన్యం విక్రయించిన 48 గంటల వ్యవధిలో వారి ఖాతాలలో బిల్లులకు సంబంధించిన డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, తేమ కొలిచే యంత్రాలు, గ్రెయిన్ క్యాలిపర్స్ సరిపడా సంఖ్యలో సిద్ధంగా ఉంచాలని, తాగునీరు, నీడ వంటి వసతులు కల్పించాలని సూచించారు. ఎక్కువ సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకుని వెంట వెంటనే ధాన్యం తూకం జరిగేలా, ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు రవాణా జరిగేలా సరిపడా లారీలు అందుబాటులో ఉండేలా చొరవ చూపాలన్నారు. ధాన్యం అమ్మకాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు తెలియజేసేందుకు వీలుగా జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ తో కూడిన కంట్రోల్ రూమ్ ను నెలకొల్పాలని ఆదేశించారు. రైతుల నుండి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, నిరంతరం పర్యవేక్షణ జరపాలని కలెక్టర్లకు సూచించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రభుత్వం దృష్టికి తేవాలని పూర్తి పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు పూర్తి స్థాయి మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులందరూ సమిష్టిగా, సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. రైతుల నుండి ఏ చిన్న ఫిర్యాదు సైతం రాకుండా చూసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు సరిపడా గిడ్డంగులు, స్టోరేజ్ పాయింట్లను గుర్తించాలని సూచించారు.

## ఢిల్లీ ఆదికర్మ యోగి అభియాన్ కు జిల్లా గిరిజన వాసులు

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి): ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజ ర్షిషా ఆదేశాల మేరకు ఢిల్లీలో జరిగే ఆదికర్మయోగి సద స్సు లో పాల్గొనేందుకు ఆదిలా బా ద్ జిల్లా ఐటిడిఏ నుంచి ఆది వాసీ గిరిజన వాసులు బయ లు దేరి వెళ్లారు. ఈ నెల 17న జాతీయగిరిజన వ్యవహారాల శాఖ న్యూఢిల్లీ వారు నిర్వహిం చే సదస్సుకు రావాలని వచ్చి న ఆహ్వానం మేరకు ఆదిలాబా ద్ జిల్లా నుండి "కేంద్ర ప్రభుత్వ గిరిజన వ్యవహారాల శాఖ ని ర్వ హించే జాతీయ స్థాయి " ఆ దికర్మయోగి అభియాన్ కార్య క్రమానికి జిల్లాలో ఆది కార్మ యోగి కార్యక్రమ ద్వారా 150 గిరిజన ఆదివాసీ గ్రామాలలో సంపూర్ణ అభివృద్ధి కొరకు చెప ట్టిన గ్రామ ప్రణాళికలు 2025 - 2030 (5) పంచవర్ష ప్రణాళి కలు తయారు చేయడం లో చురుకుగా పని చేసిన ఉట్నూ ర్ ఐటిడిఏ జిల్లా స్థాయి అధికా రి, పెసా జిల్లా కో ఆర్డినేటర్, జిల్లా మాస్టర్ ట్రేనర్ అర్క వ సంత్ రావు, మండల్ స్థాయి అధికారి, ఐటిడిఏ గిరిజన సం క్షేమం, విద్యాశాఖ ఎస్ సిఆర్ పి %ఽ% బ్లాక్ లెవెల్ మాస్టర్ ట్రై నర్ జాదవ్ రాజేశ్వర్ బాబు, గ్రామ పంచాయతీ స్థాయి అ ధికారి, పెసా మొబలైజర్ కినక నంద కిషోర్ మందగూడ అను ముగ్గురు బుధవారం ఢిల్లీ కి బయలు దేరివెళ్లారు.

## బ్యాడ్జిల ఆవిష్కరణ

బోథ్, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి): బోథ్ మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో బోథ్ నేచర్ కన్జర్వేషన్ సొసైటీ బ్యాడ్జీలను ఎంపీడీవో ఎల్ రమేష్ ఎఫ్ఆర్ఓ టి ప్రణయ్ హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ నార్త్ తెలంగాణ కోఆర్డినేటర్ %ఎతీ% వెంకట్ %జుణ××% కోఆర్డినేటర్ దేవేందర్ గార్లు బుధవారం ఆవిష్కరించారు. అనంతరం సొసైటీ అధ్యక్షుడైన శేఖర్ గారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ఈ ప్రాంతం ఎన్నో ఎంతో విలువైన అటవీ సంపదను కలిగి ఉందని దానిని కాపాడవలసిన బాధ్యత సొసైటీతో పాటుగా ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా నీటి వనరులు వృధా గా చేయనీయకుండా గ్రామాలలో అవగాహన సదస్సులను ఈ సొసైటీ ద్వారా కల్పించాలని కోరారు. అలాగే ఈ సమస్త ఇంకా మరింత ఉన్నత స్థానానికి చేరుకొని ఎన్నో అవార్డులను పొందాలని ఆకాంక్షించారు. ప్రకృతి పర్యావరణపరంగా ప్రతి ఒక్కరిని కాపాడుటలో భాగస్వాములు చేయుటలో విజయవంతం అవ్వాలని తెలిపారు. సమాజంలో నీ పలు సమస్యల పరిష్కారంతోపాటుగా అన్ని రంగాల పరంగా అభివృద్ధి వైపు ప్రతి ఒక్కరిని నడిపించేలా మార్గదర్శకం చేయాలని సూచించారు.

# డాక్యుమెంట్లు పరిశీలించి కొను గోలు చేసిన భూములను వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ చుట్టుప్రక్కల ప్రాం తంలో భూముల కు విలువ అ ధికంగా పెరగడం వల్ల అక్రమా లు కూడా అధికంగా జరుగుతున్నాయని, అందుకు ప్రజలు భూములను కొనుగోలు చేసే సమయంలో ఆ భూమి పూర్వ పరాలు పరిశీలించి కొనుగోలు చేయాలని, డాక్యుమెంట్లను సై తం పరిశీలించి కొనుగోలు చేసి న వెంటనే రిజిస్ట్రేషన్ చేయిం చుకోవాలని ఆదిలాబాద్ తహ సిల్దార్ అధికారులు సూచిం చారు. ఇటీవల జిల్లా కేంద్రంలో ఈడి అటాచ్మెంట్ లో ఉన్న భూ ముల అక్రమ రిజిస్ట్రేషన్ లపై అధికారులు క్లారిటీ ఇచ్చారు.

**వివరాలు ఇలా ఉన్నాయి**

ఆదిలాబాద్ అర్బన్ మండ లంలోని భుక్తా పూర్ గ్రామంలో సర్వే నెంబర్ 65 లో భూమి వి స్తీర్ణం పెరిగినట్లు, అక్రమ రిజి స్ట్రేషన్లు జరిగినట్లు, ఈడీ ఆధీనంలోని భూములను కబ్జా చే సే ప్రయత్నాలు జరిగినట్లు ఆరోపణలు వెలుబడ్డాయి. ఈ విషయాలపై స్పష్టత కల్పించడానికి, వాస్తవాలను వెల్లడి చే యడానికి “తీన్సాల పహని” ప్ర కారం భుక్తాపూర్ గ్రామ సర్వే నెంబర్ 65 లో భూమి విస్తీర్ణం 15.24 గుంటలు కానీ ప్రస్తుత భూ భారతి పోర్టల్ లో 21.33 ఎకరాలుగా నమోదు కలదు. అంటే 6.08 విస్తీర్ణం ఎక్కువ గా నమోదు కలదు. 2002- 2003 సంవత్సరం పహని ప్రకారం 16.27 గా నమోదు జరిగి భూభారతి వచ్చే సరికి విస్తీర్ణం 21.33 గా పెరిగింది. ఇదిలా ఉండగా ఈ భూమిని జి.ఎస్ ఆయిల్స్ లిమిటెడ్ నుండి డెట్ రికవరీ ట్రిబ్యునల్ ఆర్సి నం. 314/2020 తేదీ 30.12. 20 20 ద్వారా ఆటచ్ మెంట్ చేయగా ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఫైల్ నం. %జుజ×ూ జ్గూ%/04/20 16/1270 తేదీ 25.03.2022 ప్రొసీడింగ్స్ ఇ చ్చి ఉన్నారు. ఈ భూమి ఇ న్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టీ కోడ్ సెక్షన్ 154(1) కింద బ్యాం క్రప్టీ ట్రస్టీ కస్టడీలో పెట్టడం జ రిగినది. సార్ఫాసి చట్టం 2002 కింద అప్పటి జిల్లా కలెక్టర్ ఈ భూమిని స్వాదీన పర్చుకుని అధీకృత అధికారి స్టేట్ బ్యాం కు అఫ్ ఇండియాకి స్వాధీన ప రచమని ప్రొసీడింగ్స్ నం.సి1 /2351/2019 తేదీ 09.12. 2019 ద్వారా అదేశాలు ఇవ్వ డం జరిగింది. కానీ ఈ ఆదేశా లు అమలు కాలేదు. ఈ భుమి ని ట్రాన్స్ఫర్ కాకుండా పిఓబి లో ఆన్ లైన్ లో నమోదు చే యలేదు. ఐతే తేదీ 25.3. 2022 ద్వారా అటాచ్ ఐన భూ మి 2013 లోనే మనోజ్ కుమా ర్ పట్టదార్ జిపిఏ ద్వారా పూ నం వ్యాస్ కి రిజిస్టర్డు దస్తావే జు 2163/2013, తేదీ 25.3. 2013, 3879/2014 ద్వారా పూనం వ్యాస్, అనుపమ వ్యా స్ కి రిజిస్ట్రేషన్ చేయడం జరి గింది. ఇది ప్రొహిబిటెడ్ ఆర్డర్ బుక్ (పీఓబీ)లో చేర్చకపోవ డంవల్ల తిరిగి అనుపం వ్యాస్, పూనం వ్యాస్ కలిసి 15/ 202 3 తేదీ 17.08.2023 ద్వారా ర మేష్ శర్మకి స్లాట్ బుక్ చేసి రిజిష్టర్డ్ డాక్యుమెంట్ చేయడం జరిగింది. అంటే ఈడి అటా చ్మెంట్ కు ముందే 2013 లోనే మనోజ్ కుమార్ అమ్మి వేయ డం జరిగింది. విస్తీర్ణం పెరిగి లే ని భూమిని రిజిస్ట్రేషన్ చేసి ఈడి అటాచ్ డ్ భూమిపైకి క బ్జా తేసుకోడానికి ప్రయత్నం చేయడం జరిగింది. ఈ విష యం తెలిసీ, దురాలోచన తో మనోజ్ శర్మ, పూనం వ్యాస్, అ నుపంవ్యాస్ అధికారులను త ప్పుదోవ పట్టించి స్లాట్ బుక్ చే సి రిజిస్ట్రేషన్ చేయించడం జరి గింది. ఈ ఈడి జప్తు విషయం సమాచారం లేకపోవడం, పిఓ బి లో నమోదు కాకపోవడం వ ల్ల స్లాట్ బుక్ జరిగి 4.8.20 23 నాడు ఉద్యోగ భాధ్యత స్వీ కరించిన ప్రస్తుత తహసిల్దార్ తేదీ 17.08.2023 నాడు అ ప్పటి ధరణి నిబంధనల మేర కు స్లాట్ బుక్ ఐన దరఖాస్తు రి జిస్ట్రేషన్ చేయడం జరిగింది. రమష్ శర్మ తిరిగి ఈ భూమిని నాలా కన్వర్షన్ చేయుటకు స్లాట్ బుక్ చేయగా ఈడి కేసు విషయం తెలిసిన పిమ్మట ఆ నాలా దరఖాస్తు అమలు చే యకుండా నిలిపివేయడం జరి గింది. అలాగే తప్పుదోవ పట్టిం చి ఈ భూమి సప్లిమెంటరీ సెత్వార్ పొందడం జరిగింది. ఈ విషయం తెలిసిన వెంటనే ప్రా థమి క విచారణ జరిపి ఆ రిజి స్ట్రేషన్ డాక్యుమెంట్లు, సప్లి మెంటరీ సేత్వార్ రద్దు కొరకు జిల్లా కలెక్టర్ కి ప్రతిపాదనలు పంపడం జరిగింది. వాటి రద్దు కు కలెక్టర్ ఆదేశాలు జారీ చే యడం జరిగింది. ఈ ఆదేశాలు అమలుకు చర్యలు తీసుకోవ డం జరుగును. ఈ విషయమై ఆదిలాబాద్ అర్బన్ మండల ఇతర ప్రభుత్వ శాఖల అధికారులకు, ప్రైవేటు వ్యక్తులకు, సంస్థలకు ప్రభుత్వ భూ ములు, ప్రైవేటు భూముల విష యంలో, ఏమైనా కోర్టు ఉత్తర్వులు, వివాదాలు ఉంటె ప ట్టా మార్పు అబ్యంత రాలు ఉన్ను యెడల ఆ భూమికి సం బందించిన డాకు మెంట్స్ తో సంబందిత తహసీల్దారు ని సంప్రదించాలని, భూములు కొనేముందు రికార్డు, టైటిల్ ఫీల్డ్ పై సరి చూస్కొని , ఈసీ చూ స్కొని, కోర్ట్ కేసులు ఏమైనా ఉ నాయా తదితర డాకుమెంట్స్ పరిశీలించి కొనుగోలు, రిజిస్ట్రే షన్ చేస్కోవాలి అని రెవెన్యూ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## విఎంసి సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి):** జిల్లా కేంద్రంలోని కేంద్రీయ వి ద్యాలయంలో నిర్వహించిన విద్యాలయ మేనేజ్మెంట్ కమిటీ (విఎంసి) సమావేశానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతి థిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా విద్యాలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై కమిటీ సభ్యులతో విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్యమైన విద్యాలయ కార్య కలాపాల సమీక్ష, కేంద్రీయ వి ద్యాలయానికి సంబంధించిన అన్ని విషయాల పై ప్రిన్సిపాల్ అతుకాపురం అశోక్ సమగ్రం గా వివరించారు. విద్యాలయ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై చర్చ జరిగింది. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి విద్యా సంభందిత లక్ష్యాలు, సన్నద్ధత, ప్రోత్సాహక విషయాల పై పలుసూచనలు ఇచ్చారు.

**ఉపాధ్యాయులతో చర్చ:**

విద్యాలయంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో చర్చించి వి



ద్యా నాణ్యత మెరుగు పరచడం, విద్యార్థుల ప్రగతికి ఉపాధ్యాయుల పాత్ర వంటి అంశా లపై సలహాలు, సూచనలు ఇ చ్చారు. ఈ సమావేశం విద్యా లయ అభివృద్ధి, విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు కోసం దోహ దపడేలా దిశానిర్దేశం చేశారు.

## ఖానాపూర్ పట్టణబస్టాండ్ ప్రాంతంలో రెండు రోజులపాటు విద్యుత్కు అంతరాయం

**ఏఈ రాంసింగ్ వెల్లడి**



**ఖానాపూర్ అక్టోబర్ 15( ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టనం లో రెండు రోజులపాటు విద్యుత్కు అంతరాయం కలుగుతుందని ఏఈ రాంసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు విద్యుత్ వినియోగదారులు నేడు అనగా గురు శుక్ర శనివారాలు తేదీ 16 నుంచి 18 దాకా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు బస్టాండ్ ఏరియా, ఏఎంకే ఫంక్షన్ హాల్ టవర్స్ కాలనీ బస్టాండ్కు చుట్టుపక్కల కాలనీ వాసులకు విద్యుత్ అంతరాయము ఉంటుందని వివరించారు ఏ అసౌకర్యానికి చింతిస్తున్నామని అయితే బస్టాండ్ ఏరియాలోని ఉన్న రెండు ట్రాన్స్ఫార్మర్లకు సంబంధించిన లైన్లు ట్రాన్స్ఫార్మర్లు రెన్యువేషన్ , ఆధునికరణ,పాత లైన్లు తొలగించి కొత్త లైన్లు వేయడం జరుగుతుందన్నారు విద్యుత్ వినియోగదారులకు రాబోవు రోజులలో ఎలాంటి అంతరాయం లేకుండా, నాణ్యమైన విద్యుత్ అందించడానికి ఆధునీకరణ పనులు చేయడం జరుగుతుందని దీనికి సహకరించాలని కోరారు ఈ విషయాన్ని గమనించి మా విద్యుత్ సంస్థకు మూడు రోజులు సహకరించలనివిద్యుత్ అధికారి, ఎం రాంసింగ్ తెలిపారు

## కరాటే పోటీలో జోనల్ స్థాయికి జాం విద్యార్థిని



**సారంగాపూర్ అక్టోబర్ 15 (ప్రజాజోతి):** సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జాం సారంగాపూర్ మండల్ జిల్లాస్థాయి కరాటే అండర్ 17 పోటీలు అక్టోబర్ 13వ తేదీన నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ మినీ స్టేడియంలో జరిగగా దానిలో భాగంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జామ్ కి చెందిన డి. నందిని జోనల్ స్థాయికి ఎంపిక అయ్యారు. పోటీలు జోనల్ స్థాయిలో 17వ తేదీన మంచిర్యాల్ లో జరుగుతాయాని. నందిని కుబీర్ గ్రామానికి చెందిన లింగారాం లలిత ల కూతురు వీరు వ్యవసాయ కుటుంబానికి చెందినవారు. నందిని ప్రతిభ గుర్తించిన పాఠశాల పి ఈ టి సుస్మిత పిడి సుప్రియ లను కళాశాల ప్రిన్సిపాల్ బి సంగీత, పాఠశాల సిబ్బంది అభినందించారు .

## 39 సార్లు రక్తదాత విజయ్ ఆనంద్

**ఖానాపూర్ రూరల్ అక్టోబర్ 15 ప్రజాజ్యోతి ) :** ఖానాపూర్ మండలం సత్తెనపల్లి గ్రామానికి చెందిన సిర్ల విజయ్ ఆనందు 39 సార్లు రక్తదానం చేసి రక్తదాతగా నిలిచారు ఈ సందర్భంగా బుధవారం గుండంపల్లి గ్రామానికి చెందిన బోజవ్వకు బి పాజిటివ్ రక్తం అవసరం కాగా సమాచారం తెలుసుకొని నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి విచ్చేసి ఇవ్వడం పట్ల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ మానవాళిలో అత్యంత ముఖ్యమైనది భోజనం తోపాటు ప్రాణమని అన్నదానం రక్తదానం విలువైనదని అన్నారు



# శరవేగంగా నూతన కలెక్టరేట్ నిర్మాణ పనులు





- 55 కోట్లతో నిర్మితమవుతున్న కలెక్టరేట్
- 125 మంది లేబర్లతో నిర్మాణ పనులు
- పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నూతన కలెక్టరేట్ భవన నిర్మా ణం పనులు శరవేగంగా జరు గుతున్నాయి. శిథిలావస్థకు చే రుకున్న ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఏ బ్లాక్ భవనం పూర్తిగా కూలి పోయింది. దీం తో ఈ కలెక్టరేట్ భవనంలో కొనసాగుతున్న వివిధ శాఖల అ ధికారులు, సిబ్బంది తీవ్ర భయాందోళనలకు గురవుతు న్నారు. బిక్కు బిక్కు మంటూ విధులు నిర్వహిస్తున్నారు. ఈ భవనంను పూర్తిగా కూల్చివేయాలని నిపుణులు సూచిం చారు. గత కొన్ని ఏళ్లుగా కొనసాగుతున్న నూతన భవనం పనులు నత్తనడకన సాగడం వల్ల అక్కడికి ఈ కార్యాలయా న్ని మార్చ లేక పోయారు. అ యితే ఇటీవల కూలిన ఈ భ వనం వల్ల కొన్ని శాఖలను పా త కలెక్టరేట్ నుంచి ఇతర కా ర్యాలయాలకు మార్చారు. అ యితే నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను వేగవంతం చేశారు. జిల్లా కేంద్రంలో నూత నంగా నిర్మాణంలో ఉన్న సమీ కృత జిల్లా కార్యాలయాల స ముదాయ భవనం (ఐ-డిఓసి) ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బుధవారం సాయంత్రం ఆక స్మికంగా సందర్శించారు. ఈ సం దర్భంగా కలెక్టర్ నిర్మాణ పను ల పురోగతి, నాణ్యత, పని తీ రును పునః పరిశీలించారు. పలు విభాగాలను స్వయంగా పరిశీలించిన ఆయన, సంబంధిత అధికారులకు అవసరమై న సూచనలు మార్గదర్శకాలను అందించారు. ఈ సంద ర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ, సమ యానికి పనులు పూర్తి కావడం అత్యంత అవసరం అని నా ణ్యతలో రాజీ పడకుండా పనులు వేగంగా జరగాలి," అ ని పేర్కొన్నారు. హెలిప్యాడ్, పార్కింగ్ తదితర అంశాలపై చర్చించారు. వచ్చే ఏడాది మా ర్చి లోగా పూర్తి చేయాలని ఆన్నారు. ఈ సందర్భంలో ఆర్ అండ్ బి అధికారి నర్సయ్య, జిల్లా ప్రాజెక్ట్ ఇంజనీర్ లు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ కార్మికుల తొలగింపు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయమా



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో ని గిరిజన ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాలలో పనిచేస్తున్న వందలాదిమంది కాంట్రాక్టు ఉ ద్యోగులను, కార్మికులను విధు ల నుంచి తొలగించడం పట్ల సి పిఎం పార్టీ నాయకులు ఆగ్ర హం వ్యక్తం చేశారు. ఉద్యోగు లను తొలగించడం వెనుక ప్ర భుత్వ హస్తము ఉందా లేక ప్రా జెక్టు అధికారి సొంత నిర్ణ యమా స్పష్టం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ధర్మనాల మల్లేష్ డిమాండ్ చేశారు. ఐటీడిఎ హాస్టల్స్ లో పని చేస్తున్న ఆది వాసీ కార్మికులను ఉట్నూర్ ఐటిడిఎ పీఓ అక్ర మంగా తొల గించడాన్ని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభు త్వ నిర్ణయమా లేఖ పీఓ వ్యక్తి గత నిర్ణయమా ప్రభుత్వం స్ప ష్టం చేయాలనీ డిమాండ్ చేశా రు. రాష్ట్ర వ్యాపితంగా కార్మికు లు గత నెల రోజులుగా సమ్మె చేస్తుంటే ఎక్కడ లేని విధంగా కొమురం భీం జిల్లా కార్మికుల ను ఉట్నూర్ ఐటీ డి ఎ పీఓ విధుల నుంచి తొలగించడం ఏమిటి అని ప్రశ్నించారు .35 సం"రాలుగా చాలీ చాలని వే తనాలతో ఆదివాసీ విద్యార్థు లకు సేవలు చేస్తున్న ఆదివాసీ కార్మికుల కు ఇచ్చే వేతనాలనే తగ్గిస్తామని రాష్ట్ర ప్రభుత్వం జీ వో 64 పేరా బెదిరింపులకు పా ల్పడితే కార్మికులు సమ్మె చేయ కుండా ఇంకేం చేస్తారని ఆయ న ప్రశ్నించారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల చూసి వాటికి అనుగుణంగా వే తనాలు పెంచాల్సింది పోయి ఇస్తున్న వేతనంలో తగ్గించడం ఎం న్యాయం ? అని ప్రశ్నించా రు. ఎనిమిది నెలలుగా వేతనా లు పెండింగ్ లో ఉంటే వేతనా లు తీసుకుంటూ సమ్మె చేస్తు న్నారని పీఓ ప్రకటించడం సరై నది కాదు అని, ఒక అధికారి లా కాకుండా రాజకీయ నాయ కురాలిగా పీఓ వ్యవహరించ డం సమంజసం కాదని అన్నా రు. 35 ఏండ్లుగా పనిచేస్తున్న రెండు వందల మంది కార్మికు లను ఒక్క కలం పోటుతో తొ లగిస్తారా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీ కార్మికులు ఐ టి డి ఎ ముందు నిరసన వ్య క్తం చేస్తుంటే రాత్రి పూట కరెం ట్ కట్ చేయించి పోలీస్ లతో అరెస్టులు చేయించి నానా రకా ల ఇబ్బందులకు గురి చేయ డం చూస్తుంటే కార్మికుల పట్ల పీఓ కు ఉన్న వ్యతిరేకత అర్థం అవుతుందన్నారు. ఆదివాసి కార్మికుల అక్రమ తొలగింపును వెంటనే వెనక్కి తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జో క్యం చేసుకోవాలని, న్యాయమై న కార్మికుల డిమాండ్లు పరిష్కరించి సమ్మె విరమణకు చొరవ చూపాలని అయన డిమాండ్ చేశారు .

## నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ టెక్నికల్ అఫీషియల్ గా సంతోష్ యాదవ్

**మంచిర్యాల ,15,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** బెల్లంపల్లి కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో పీఈటి గా విధులు నిర్వర్తిస్తున్న సల్పాల సంతోష్ యాదవ్ నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ టెక్నికల్ అఫీషియల్ గా నియమితులయ్యారని తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సారంగపాణి మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఈ. మారయ్య బుధవారం తెలిపారు. హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో అక్టోబర్ 16 నుండి 18 వరకు జరగనున్న 5వ ఇండియన్ ఓపెన్ అండర్ 23 నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ కు టెక్నికల్ అఫీషియల్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ కు టెక్నికల్ అఫీషియల్ గా సంతోష్ నియామకం పట్ల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ రవి ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు రాజా రమేష్, ఉపాధ్యాయుని, వ్యక్తం చేసి అభినందించారు



## అందరి ఆమోదం పొందిన వ్యక్తికే డీసీసీ అధ్యక్షుడి పదవి

**ఇచ్చోడ, అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీలో కిందిస్థాయి కార్యకర్త నుంచి ప్రజా ప్రతినిధు ల వరకు అందరి ఆమోదం పొందిన వ్యక్తికే డీసీసీ అధ్యక్షు డిగా పదవిని కేటాయిస్తామని ఏఐసీసీ పరిశీలకులు కర్ణాటక ఎమ్మెల్యే అజయ్ సింగ్ అన్నా రు. ఆదిలాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడి ఎన్నికల నియామక ప్రక్రియకు సంబంధించి బోథ్ ని యోజకవర్గంలోని ఇచ్చోడ ప ట్టణంలోని ఓ కన్వెన్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో బుధవారం నిర్వహించిన సం ఘటన్ శ్రీజన్ అభియాన్ కా ర్యక్రమంలో ఆయన పాల్గొని, పలువురు ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అజయ్ సింగ్ మాట్లాడుతూ పార్టీ కార్య కర్తల అభిప్రాయాలను తీసుకొ ని, వచ్చిన పేర్లకు సంబంధించి వివిధ కోణాల్లో పరిశీలించి, పా ర్టీ అధిష్టానానికి కార్యకర్తల,నా యకుల అభిప్రాయాలను అం దజేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయి ఉండి, ఏ స్థా యిలో పనిచేసే వ్యక్తి అయినా డీసీసీ అధ్యక్ష పదవికి అర్హులే న్నారు. తుది నిర్ణయము కా ర్యకర్తల అభిప్రాయం మేరకే న ని తెలిపారు. ఈ కార్యక్రమం లో సంఘటన్ శ్రీజన్ అభియా న్ సమన్వయకర్త గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కా ర్యదర్శి సిహెచ్ రాం భూపాల్, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు జి తేందర్, డిసిసిబి చైర్మన్ అడ్డి భోజారెడ్డి, ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ చారి, మాజీ ఎంపీ సోయం బాపురా వు, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, పీసీసీ జనరల్ సెక్రటరీ నరేష్ జాదవ్, బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగా రెడ్డి, ఇచ్చో డ మార్కెట్ కమిటీ చైర్మన్ స త్యవతి కోటేశ్వర్, బోథ్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, ఇచ్చోడ ఆత్మ చైర్మన్ అశోక్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సం ఘాలు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ , బీసీ, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ, మహిళా,సేవాదళ్ వివిధ మండల అధ్యక్షులు, సీ నియర్ నాయకులు కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆత్మహత్యలకు గురి కాకుండా ప్రభుత్వ చర్యలు ఉండాలి

**బజార్ హత్నూర్,అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):** అప్పుల బాధలు భరించలేక రైతులు చేసుకుంటున్నా ఆత్మ హత్యల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతు స్వరాజ వేదిక ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్ర న్న డిమాండ్ చేశారు. బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని పైడిపల్లి విలాస్ అనే రైతు ఆ త్మహత్య చేసుకున్న కుటుంబా న్ని రైతు ఆత్మహత్యల నివార ణ కమిటీ,రైతు స్వరాజ్య వేదిక ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న, బజార్ హ త్నూర్ గ్రామ పెద్ద చట్ల ఉత్%శీ% తో కలిసి వారి కుటుంబ సభ్యు లను బుధవారం పరామర్శిం చారు. ఆ రైతు కుటుంబ వివరాలు, ఆయన కౌలుకి తీసుకు న్నభూమిలో వేసిన పంటకు అ యిన ఖర్చుల వివరాలను న మోదు చేసుకున్నారు. గత రెండు, మూడు సంవత్సరాల నుంచి అధిక,అత్యల్ప వర్షపా తాలు నమోదు కావడంతో ఆ రైతు ఆశించినంత పంట దిగు బడి రాలేదని మనోవేదనకు గురై తన ఇంటివద్దనే పురుగు ల మందు తాగి ఆత్మహత్య చే సుకున్నాడని బొర్రన్న పేర్కొ న్నారు. ఈ కుటుంబానికి రా ష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిఓ నంబర్ 194 ప్రకారంగా ఆరు లక్షల రూపాయల పరిహారం ఇచ్చి,ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే విదంగా ప్ర యత్నం చేయవలసిన అవస రం ఉందని ఆయన అన్నారు. కుటుంబ యజమానురాలికి నె లకు రూపాయలు 5000 పెన్ష న్ ఇవ్వాలని తెలిపారు. గ్రామీ ణ ప్రాంతాలల్లో వ్యవసాయ శా ఖ ,రెవెన్యూ సిబ్బంది కలిసి రైతు ఆత్మహత్యాలు జరుగ కుండా అవగాహనా సదస్సు లు నిర్వహించాలని అన్నారు. ప్రతి రైతుకి ఆర్థిక భరోసా క ల్పించే విదంగా చిరు ధాన్యల పై, ఆకు కూరగాయల సాగు ను ప్రోత్సహించే విదంగా నెల సరి ఆదాయం రూపాయలు 15,000 వచ్చే విదంగా ప్రయ త్నం చేయ వలసిన అవసరం ఉందని సంగెపు బొర్రన్న తెలిపారు.



## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సోయా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించండి

- జిల్లా ఇంచార్జి మంత్రిని కలిసిన ఉమ్మడి జిల్లా బిజెపి ఎమ్మెల్యే లు
- నాలుగైదు రోజుల్లో కొనుగోళ్లు చేపడతామని హామీ ఇచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వెంటనే సోయా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని బిజెపి ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. మార్కెట్ లో సోయా పంటకు ధర లేక రైతులు భారీ స్థాయి లో నష్టపోతున్నారని తక్షణమే ప్రభుత్వం సోయా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, రైతంగానికి మద్దతు ధర కల్పించాలని జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తో కలిసి వినతి పత్రాన్ని అందించారు. బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబులతో కలిసి వెళ్లి అయన హైదరాబాద్ లో ఇంచార్జి మంత్రిని కలిశారు. ఇప్పటికే ఆలస్యం అయిందని తక్షణమే కొనుగోళ్ల కు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రైతులు పెద్ద మొత్తం లో సోయా పంటను పండిస్తారని ఇంచార్జి మంత్రి కి వివరించారు. అదే విధంగా భారీ వర్షాలతో నష్టపోయిన రైతంగాన్ని అదుకోవాలన్నారు. నాలుగైదు రోజుల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అవుతాయని మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యేలు చెప్పారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యేలా ఎమ్మెల్యేలు గత నాలుగైదు రోజులుగా హైదరాబాద్ లోనే మకాం వేసి మంత్రులకు, అధికారులకు సమస్యను విన్నవించారు.

## డీసీసీ అధ్యక్ష పదవికి బోరంచు శ్రీకాంత్ రెడ్డి దరఖాస్తు



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఆదిలాబాద్ డిసిసి అధ్యక్షులు నియామకం కోసం దరఖాస్తు చేసుకున్నారు. డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియపై చేపట్టనున్న అభిప్రాయ సేకరణకి విచ్చేసిన ఏఐసిసి పరిశీలకులు, కర్ణాటక రాష్ట్ర జేవర్గి ఎమ్మెల్యే అజయ్ సింగ్ ని మర్యాద పూర్వకంగా కలిసి డీసీసీ అధ్యక్ష నియామకానికి సంబంధించి తన దరఖాస్తును సమర్పించారు. ఒక రైతు బిడ్డగా క్షేత్ర స్థాయి నుండి ప్రజల కష్టాలు తెలిసిన వాడిగా 2001 నుండి పార్టీ కోసం విశేషంగా పాటుపడుతూ మాజీ మంత్రి స్వర్గీయ రామచంద్రా రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ ఎవరికి టికెట్ ఇచ్చినా విధేయతతో పని చేయడం జరిగిందన్నారు.జిల్లా వ్యాప్తంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ నిత్యం ప్రజల్లో ఉంటున్న తనకు పదవి కట్టబెడితే జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింతగా పటిష్టం చేయడానికి కృషి చేస్తానని , ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మరింతగా ప్రజల్లోకి తీసుకు వెళ్లేలా పనిచేస్తానని తెలపడం జరిగింది. పదవి కట్టబెడితే చిన్న పెద్ద నాయకులు అనే తేడా లేకుండా అందరినీ కలుపుకుని అటు కేంద్రంతో పాటు ఇటు రాష్ట్రం లో నూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చేలా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు అసెంబ్లీ సీట్లు, పార్లమెంట్ నియోజకవర్గ గెలుపు కోసం కష్టపడు తానని తెలపడం జరిగింది.

# సంఘటన్ శ్రుజన్ అభయాన్ కి విశేష స్పందన

- కార్యకర్తల సూచనలు, సలహాల మేరకే డిసిసి పదవుల భర్తీ చేస్తాం
- 5 -7 ఏళ్లుగా పార్టీకోసం కష్టపడి పనిచేసిన వారికే డీసీసీ పదవి
- స్థానిక సంస్థల్లో పార్టీ గెలుపు దిశగా కార్యకర్తలు పనిచేయాలి
- ఏఐసీసీ పరిశీలకులు అజయ్ సింగ్
- కార్యక్రమంలో పాల్గొని అతిథులను ఘనంగా సన్మానించి కార్యకర్తల్లో జోష్ నింపిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి






**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 15, (ప్రజా జ్యోతి):** డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియపై చేపట్టనున్న అభిప్రాయ సేకరణతో పాటు క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి మంగళవారం జిల్లా కేంద్రంలోని గాయత్రి గార్డెన్ లో కాంగ్రెస్ శ్రేణుల సమావేశం సంఘటన్ శ్రుజన్ అభయాన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ పరిశీలకులు అజయ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరుకాగా సంఘటన్ శ్రుజన్ అభియాన్ సమన్వయ కర్త గడ్డం చంద్ర శేఖర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సీహెచ్ రాంభూపాల్, కార్యక్రమ కోఆర్డినేటర్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు జితేందర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజా రెడ్డి, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాలచారి, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు, ఏఐసీసీ మెంబర్ నరేష్ జాదవ్ , బోథ్, ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిలు ఆడె గజేందర్, శ్రీనివాస్ రెడ్డి , తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, గంద్రత్ సుజాత, సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన అతిథులు మాట్లాడుతూ డీసీసీ అభ్యర్థి నియామకం విషయంలో కార్యకర్తలు, నాయకుల అందరి అభిప్రాయం తీసుకుంటామని తెలిపారు. కుల, మత, లింగ బేధం లేకుండా ఎవరైనా డిసిసి పదవికి దరఖాస్తు చేసుకోవచ్చని కార్యకర్తలకు సూచించారు. డీసీసీ నియామకం అనంతరం మండలం, బ్లాక్, తాలూకా లెవల్లో అధ్యక్షుల నియామకం చేపడతామన్నారు. పార్టీని నమ్ముకుని కష్టపడి పని చేస్తే తప్పకుండా గుర్తింపు వస్తుందని డీసీసీ అధ్యక్షుడిగా ఎవరైతే బాగుంటుందో నిర్మొహమాటంగా పరిశీలకులకు తమ అభిప్రాయం చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్రంలో బీజేపీ తీరుపై రైతులకు, సామాన్య ప్రజలకు చేస్తున్న మోసాలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అటు బుధవారం బోథ్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సంబంధించిన నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటుచేసి అభిప్రాయాలను సేకరించారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్, యువజన, విద్యార్థి, రైతు, కార్మిక అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం కృషి

**మంచిరాల ప్రతినిధి అక్టోబర్ 14 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్, లక్షెట్టిపేట మండల కేంద్రాలలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో అన్ని సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయులతో గుణాత్మక విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ గైర్హాజరు అయినట్లయితే, అందుకు గల కారణాలను తెలుసుకోవాలని, విద్యార్థుల హాజరు శాతం పెంపొందించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాల తరగతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వ్యక్తిగత పరిశుభ్రత



పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని, పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. సెలవులు పూర్తిచేసుకుని తిరిగి పాఠశాలకు హాజరు కాని విద్యార్థుల తల్లిదండ్రులను ఫోన్ లో సంప్రదించి విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు చర్యం తీసుకోవాలని తెలిపారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి వారి అభ్యాసనా సామర్థ్యాలను పరీక్షించారు. జిల్లాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ విద్యాసంస్థలో విద్యనభ్యసించి నీట్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నిర్మల్ జిల్లాలో ఎం.బి.బి.ఎస్. సీటు సాధించిన విద్యార్థినిని స్ఫూర్తిగా తీసుకుని చదువులో రాణించాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ బకాయిలపై ప్రభుత్వం, యాజమాన్యం స్పందించాలి



**మంచిర్యాల ,15,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** సింగరేణి సంస్థ బకాయిలపై ప్రభుత్వం, యాజమాన్యం స్పందించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి డిమాండ్ చేశారు .శ్రీరాంపూర్ ఏరియా లోని ఎస్ఆర్పి -1 గని వద్ద జరిగిన యూనియన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గెలిచిన సంఘాలు లాభాల ప్రకటన కార్యక్రమానికి హాజరై చెక్కుల పంపిణీలో పాల్గొని బయటికి వచ్చి నిరసన తెలియజేశామనడం హాస్యాస్పదమని, సంస్థకు రావాల్సిన 42 వేల కోట్ల బకాయిలపై బయట స్టేట్మెంట్లకే పరిమితమవుతున్నారు తప్ప దొరికిన వేదిక మీద యాజమాన్యాన్ని ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. గత సంవత్సరం కన్నా ఎక్కువ లాభాలు వచ్చాయని చెప్తున్నా యాజమాన్యం ఒక శాతం వాటా పెంచిన కూడా ఇప్పటివరకు కార్మికులకు గత సంవత్సరం కన్నా తక్కువ లాభాలే పంపిణీ చేశారని ఈ విషయంలో కార్మికులు చాలా అసంతృప్తితో ఉన్నారన్నారు . అవకాశం దొరికిన స్ట్రక్చర్ సమావేశంలోనూ దసరా సెలవు మార్పు చేయించలేక సమావేశాన్ని వాయిదా వేసి వచ్చి కార్మిక సమస్యలను తీర్చాల్సిన వేదికను బహిష్కరించడం వలన సాధించినది ఏమిటని ప్రశ్నించారు . ఉద్యోగాలు ఇచ్చినప్పుడు గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వాలు వేదికల మీద ఉంటున్న గెలిచిన గుర్తింపు ప్రాథమిక సంఘాల నాయకులు ఇన్వాల్యుడేషన్ అయిన డిపెండెంట్ లకు ఉద్యోగాలు ఇవ్వకుంటే మాత్రం సరిసప్పుడు చేయడం లేదని మెడికల్ బోర్డు ఎత్తివేస్తున్నారని ప్రచారం జరుగుతున్న దానిపై గెలిచిన సంఘాలు మౌనం వినడం లేదని అన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే అన్ని సంఘాలను కలుపుకొని పోరాటం చేస్తామన్న గుర్తింపు సంఘం నాయకులు ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు దాటిన సమస్యలు పరిష్కారం కానందున ఇప్పటికైనా అన్ని సంఘాలను కలుపుకొని పోరాటాలకు పిలుపునివ్వాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం సింగరేణి గురించి గొప్పలు చెప్పేటప్పుడు సంస్థకు రావలసిన బకాయిలపై చెప్పాలని దీనికి పూర్తి బాధ్యత కోల్ బెల్టు ప్రాంత ఎమ్మెల్యేలు వహించాలని , లేదంటే భవిష్యత్తులో గత ప్రభుత్వ కోల్ బెల్ట్ ప్రాంత ప్రజాప్రతినిధుల ఎమ్మెల్యేల పరిస్థితిని గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ, రాష్ట్ర కమిటీ సభ్యులు కస్తూరి చంద్రశేఖర్ ,చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంగళ శ్రీనివాస్, బ్రాంచ్ నాయకులు వెంకట్ రెడ్డి , గోపాల్ సింగ్ రాథోడ్ లు పాల్గొన్నారు .

## బోదకాలు సర్వేను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకుడు

**జన్నారం,అక్టోబర్15(ప్రజాజ్యోతి):** జన్నారం మండలం రోటి గూడ గీతా నగర్ జరుగుతున్న బోదకాలు వ్యాధి (టాస్ )1 సర్వేను బుధవారం రోజున రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ లక్ష్మణ్ పరిశీలించారు. గీతా నగర్ లో జరుగుతున్న బోదకాలు వ్యాధి టాస్ సర్వే జరుగుతున్న గృహాలను సందర్శించి టెస్టు రిపోర్టులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోదకాలు వ్యాప్తి చెందుతున్న ప్రాంతాలలో, ప్రజలు అప్రమత్తంగా ఉండటం మరియు జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమని, ఆరోగ్య అధికారుల సూచనలను పాటించడం, దోమల నిర్మూలన కార్యక్రమాలలో సహకరించడం ద్వారా బోదకాలు వ్యాప్తిని అరికట్టవచ్చని సూచించారు. ఈ సర్వే



కార్యక్రమంలో శ్రీనివాస్,సబ్ యూనిట్ ఆఫీసర్ మంచిర్యాల్ సంతోష్ ల్యాబ్ టెక్నీషియన్ రాంబాబు హెల్త్ సూపర్వైజర్ , నవనీల %మీన్యా% కొల్లూరి కమలాకర్ హెల్త్ అసిస్టెంట్, సత్యం ల్యాబ్ టెక్నీషియన్,శారద, సుజాత తిరుమల,ఆశా కార్యకర్తలుపాల్గొన్నారు.

# భారతరత్న డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి వేడుకలు.






**తాండూర్ అక్టోబర్ 15 ప్రజాజ్యోతి:** తాండూరు మండలం విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు పాఠశాల కరస్పాండెంట్ సురభి శరత్ కుమార్ విద్యార్థుల సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసామాన్య కుటుంబం నుంచి దేశం గర్వించదగిన శాస్త్రవేత్తగా ఎదిగి, 'మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా ఖ్యాతి గడించిన అబ్దుల్ కలాం , తన వినయంతో మరియు విజ్ఞానంతో కోట్లాది భారతీయుల హృదయాలను గెలుచుకున్నారు. రాష్ట్రపతిగా పదవి ప్రతిష్టను పెంచి, తన ప్రసంగాలతో యువతలో అపారమైన స్ఫూర్తి నింపిన అబ్దుల్ కలాం జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణం అన్నారుదేశాభివృద్ధి కోసం కలలు కనమని, ఆ కలలను కార్యరూపం దాల్చమని నేర్పిన ఆ మహనీయుని సేవలను మర్చిపోకుండా ప్రతి సంవత్సరం ఈ వేడుకలను జరుపుకోవాలని అన్నారు అనంతరం పాఠశాల ప్రాంగణంలో వివిధ రకాల పుష్పాలతో ఆయన చిత్రపటాన్ని వేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు




# జోనల్ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన స్లేట్ విద్యార్థులు.

**జన్నారం,అక్టోబర్15(ప్రజాజ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోనల్ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ హైస్కూల్ కు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు స్లేట్ విద్యాసంస్థల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 మరియు అండర్ 17 విభాగంలో జరిగిన జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీలలో అండర్ 17 బాలుర విభాగంలో గోలి మణికంఠ, బాలికల విభాగంలో సహస్ర, గౌతమి అండర్ 14 బాలికల విభాగంలో గీతిక, శ్రద్ధ శర్మ లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోనల్ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు.జోనల్ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను స్లేట్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి తో పాటు స్లేట్ హైస్కూల్ డైరెక్టర్ ఏనుగు రజిత రెడ్డి, ప్రిన్సిపల్ షిరీన్ ఖాన్, వ్యాయామ ఉపాధ్యాయులు సంతోష్, నగేష్ ,జోష్న మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## డిగ్రీ స్థాయిలోనే లక్ష్యాల నిర్దేశించుకుని పోటీపరీక్షలకు సిద్ధమవుతూ ఉద్యోగాలను సాధించాలి

- ప్రిన్సిపల్ డాక్టర్ రామాక పాండురంగ శర్మ
- మంచిర్యాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ పార్టీ

**మంచిర్యాల ,15,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాలలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీని బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామాక పాండురంగ శర్మ , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి అనుష , అధ్యాపకులు, భోధనేతర సిబ్బంది , విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక నృత్యాలతో అందరిని అలరించారు. కొత్తగా ప్రవేశము పొందిన విద్యార్థులనుద్దేశించి ప్రిన్సిపల్ మాట్లా డుతూ , డిగ్రీ స్థాయిలోనే లక్ష్యాల నిర్దేశించుకుని పోటీపరీక్షలకు సిద్ధమవుతూ ఉద్యోగాలను, ఉపాధి అవకాశాలను పొందాలని, భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు.








# నేరాల నియంత్రణకు సమన్వయంతో, ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలి

- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్.,
- కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశం



**మంచిర్యాల ,15,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** నేరాల నియంత్రణకు సమన్వయంతో, ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపిఎస్., సూచించారు . సెప్టెంబర్ నెల నేరా సమీక్షలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల, పెద్దపల్లి జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజిన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, సైబర్, క్రైమ్ ,సూసైడ్ , రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గతం లో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తు లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించారు .ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్, కేసుల పరిష్కార శాతం పెంచాలి, పాత/దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న (యు ఐ అండ్ పి టి ) కేసుల త్వరతగతిగన పరిష్కారించాలని, కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్దతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలని, గతం లో నమోదైన పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించి వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాలన్నారు . ఎస్సి ,ఎస్టి కేసు లలో, పోక్సో కేసు లలో బాధితులకు కంపన్సేషన్ త్వరగా అందేలా చూడాలని, కన్విక్షన్ శాతాన్ని పెంచి ,మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, మహిళలు, బాలికల, మైనర్ బాలుర మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగంగా స్పందించి మిస్సింగ్ కేసుల చేదనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాపర్టీ నేరాల ప్రత్యేక దృష్టి సారించి నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ,నిందితుల పట్టుకోవడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి టీమ్స్ ఏర్పాటు చేసి ప్రతి రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధగంట సమయం ప్రధాన చౌరస్తా, గ్రామాల వారిగా రోడ్ పై విషబుల్ గా ఉండాలన్నారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ చేయడం వలన మీ మీ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ ప్రసెన్స్ కనిపిస్తుంది. మీ గుర్తింపు, పోలీస్ శాఖ కీర్తి పెరుగుతుంది. ప్రజలకు పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉన్నది అనే నమ్మకం, భరోసా కలుగుతుందని, రోడ్డు ప్రమాదలలో ఎక్కువ శాతం యువత చనిపోవడం జరుగుతుందని, రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలన్నారు . విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయాలని, రోడ్ సేఫ్టీ వాలింటర్స్ ను తయారు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ అనేది ఒక పెద్ద సమస్య. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం అవసరమని తెలిపారు. సమస్యలకు తక్షణ పరిష్కారం కోసం బాధితులకు సకాలంలో సహాయం అందేలా చూడాలని సూచించారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని గంజాయి నియంత్రణ కు ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేయాలని, గంజాయి, డ్రగ్స్ వంటి నేరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు . అదేవిదంగా చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పోలీస్ శాఖ, రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రతిష్ట కు భంగం కలిగించే విధంగా విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ అధికారుల పనితీరుపైనే రామగుండము పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు ఆధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ .భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, సీసీ పిఎస్ ఏసీపీ రంగా రెడ్డి, సిసియస్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, కమీషనరేట్ పరిది ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.

## జిల్లాలోని పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు అందించాలి

**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 15 ప్రజా జ్యోతి:** జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో జిల్లాలోని పశువులకు టీకాలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శంకర్, ఇతర అధికారులతో కలిసి గాలికుంటు వ్యాధి నివారణ టీకాల సంబంధిత గోడ ప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీ నుండి నవంబర్ 14వ తేదీ వరకు ప్రతి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు అందించడం జరుగుతుందని, 4 నెలలు దాటిన ప్రతి పశువుకు ఈ టీకాలు అందించాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పశు సంరక్షణలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, 2 లక్షల 42 వేల పశువులకు టీకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందు కొరకు జిల్లాలో 35 బృందాల ద్వారా 94 మంది పశుసంవర్ధక శాఖ ఉద్యోగులు టీకాలను అందిస్తారని తెలిపారు. వ్యాధి కారణంగా పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందని, పునరుత్పత్తి, పని సామర్థ్యం తగ్గడంతో పాడి రైతులకు నష్టం జరుగుతుందని, దీనిని నివారించేందుకు ప్రతి పశువుకు టీకాలు అందించాలని తెలిపారు.



## శ్రీరాపూర్ ఏరియా వర్క్ షాప్ ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- ఐఎన్టియుసి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు

**మంచిర్యాల ,15,అక్టోబర్ (ప్రజాజ్యోతి):** శ్రీరాపూర్ ఏరియా వర్క్ షాప్ ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఐఎన్టియుసి కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు కోరారు . శ్రీరాపూర్ ఏరియా వర్క్ షాప్ లో బుధవారం ఐఎన్టియుసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. యూనియన్ సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు, శ్రీరాంపూర్ వర్క్ షాప్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమంను పిట్ కార్యదర్శి . రమేష్ గారి నేతృత్వంలో, పిట్ కమిటీ సభ్యుల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జెట్టి శంకర్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్మికులతో నేరుగా మాట్లాడారు. వర్క్‌షాప్ ఉద్యోగులు కొన్ని ముఖ్యమైన సమస్యలను జెట్టి శంకరావు కు విన్నవించారు. తమకు ఉదయం టిఫిన్, టీ లను ఆర్కే-7 గని నుంఛి తెప్పిసున్నారని ,దీని వల్ల తగిన పరిమాణంలో అందకపోవడం, ఆలస్యంగా రావడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయాన్నారు. సుమారు 300 పైగా ఉద్యోగులు ఉన్న వర్క్‌షాప్ ఆవరణలోనే క్యాంటిన్‌ను ఏర్పాటు చేసి, తినుబండారాల తయారీకి అవసరమైన వంటసదుపాయాలను కల్పించాలని కోరారు. వర్క్‌షాప్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగినులకు మోటార్ వైండింగ్ శిక్షణను ప్రత్యేకంగా అందించాలని కోరారు. ఇది వారి నైపుణ్యాలను పెంచి, ఉద్యోగ భద్రతను మెరుగుపరచడంలో తోడ్పడుతుందన్నారు. మోటార్ డ్రైవర్లకు అవసరమైన ప్రొటెక్షన్ షూస్ ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. రవాణా వాహనాల రిపేర్ కొరకు అవసరమైన స్పేర్ పార్ట్స్ కొరత తీవ్రంగా ఉందని తెలిపారు. వర్క్ షాప్ అధికారులతో పరిష్కార దిశలో చర్యలు చేపట్టారు. తమ యూనియన్ పోరాట ఫలితంగా కార్మికులకు నేడు అనేక ఆర్థిక ప్రయోజనాలు లభిస్తున్నాయన్నారు. కార్మికుల సమస్యలు, వాటి పరిష్కారం కోసం యాజమాన్యంతో ఎప్పటి కప్పుడు చర్చలు జరుపుతున్నారన్నట్లు తెలిపారు . సభ్యత్వ నమోదులో ఉత్సాహంగా వర్క్ షాప్ లో పనిచేస్తున్న ఉద్యోగులు, సూపర్‌వైజర్లు, మహిళా ఉద్యోగినిలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి. జనక్ ప్రసాద్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర నాయకులు: గరిగే స్వామి, కలవేణి శ్యామ్, తిరుపతి రాజు, ఏనుగు రవీందర్ రెడ్డి, నాయకులు బ్రహ్మ చారి, మహేష్ రాజు, వెంకటేశ్వర్లు, రామస్వామి, మధు, సతీష్, రాజా గౌడ్, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు

## చోరికి వచ్చారు పట్టుబడ్డారు..

**మందమర్రి , అక్టోబర్ 15(ప్రజాజ్యోతి):** మందమర్రి అప్రమత్తంగా ఉన్న సెక్యూరిటీ ఉద్యోగులను ఏరియా జిఎం ఎన్. రాధాకృష్ణ బుధవారం సన్మానించారు. ఏరియాలో సింగరేణి సామాగ్రిని దొంగలించేందుకు వచ్చి పట్టుబడిన ఘటన మంగళవారం రాత్రి జరిగింది. కే.కే ఓసి స్టోర్ ప్రాంతంలో ముగ్గురు వ్యక్తులు చోరికి యత్నించిన సమయంలో ఎం.టి.ఎఫ్ సెక్యూరిటీ సిబ్బంది ఇద్దరు వ్యక్తులను పట్టుకోగా మరో వ్యక్తి పారిపోయినట్లు తెలిపారు. పట్టుబడిన ఇద్దరు యువకులను పోలీస్ సిబ్బంది అధీనంలోకి తీసుకున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉన్న సెక్యూరిటీ ఉద్యోగులను, సెక్యూరిటీ అధికారి రవి లను జిఎం రాధాకృష్ణ అభినందిస్తూ, సన్మానించారు.



# ఆర్.టి.ఐ జిల్లా మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే కు వినతి
- సమాచార హక్కు రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొండగుర్ల కమలాకర్



**ఆసిఫాబాద్ కొమురం భీం జిల్లా , ప్రజా జ్యోతి క్రైమ్ :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే గారిని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్టిఐ వారోత్సవాలను పునస్కరించుకొని మర్యాద పూర్వకంగా కలిసి సమాచార హక్కు చట్ట బలోపేతం కొరకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొండగుర్ల కమలాకర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం జిల్లా మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో (గ్రామపంచాయతీ స్థాయి వరకు) సమాచార బోర్డులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని, సమాచార హక్కు చట్టం సెక్షన్ 4(1) (బి) ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సినా సమాచారం ప్రజలకు అందుబాటులో ఉంచాలని, సమాచార హక్కు చట్టం సెక్షన్ 26 ప్రకారం ప్రజలకు శాఖ పరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మరియు ముఖ్యంగా సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారులకు కార్యకర్తల రక్షణకు సంబంధించిన మెమో నెంబర్ 33086 సమర్థవంతంగా అమలు చేయాలని విన్నవించారు. దరఖాస్తు దారుల వివరాలు బహిర్గతం కాకుండా చూడాలని, దరఖాస్తుదారులకు చట్ట ప్రకారం గడువులోపు సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ శాఖల పరంగా సహ చట్టంపై జిల్లా డివిజన్ మండల స్థాయిల్లో నిర్వహించే ఆర్టిఐ కార్యక్రమాలకు సొసైటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలని కోరారు. సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ ప్రభుత్వ అధికారులతో కలిసి సమన్వయంతో నిరంతరం సహ చట్టం అమలుకు కృషి చేస్తుందని అన్నారు. సహ చట్టం అమలు, బలోపేతంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు, సమాచార బోర్డుల ఏర్పాటులో గ్రామస్థాయి వరకు ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపినట్లు జిల్లా కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు కబీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగారి ప్రవీణ్, జిల్లా సలహాదారులు రామ్టెంకి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు జాడి ప్రవీణ్, జిల్లా ప్రచార కార్యదర్శి, శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు జాడి రవిదాస్, జిల్లా కమిటీ సభ్యులు ఐటమ్ కిరణ్, జాడి కిషోర్ డివిజన్ కమిటీ సభ్యులు సురేష్, ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు సుధాకర్, అజిత్ వాంకిడి మండల సభ్యులు శ్రీనివాస్, తిరుపతి, కాగజ్నగర్ మండల కమిటీ సభ్యులు మద్దెల సురేష్, సిర్పూర్ మండల కమిటీ సభ్యులు ఫయాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గాలికుంటు వ్యాధి రహిత రాష్ట్రంగా కొనసాగించడానికి సహకరించాలి

మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...



**మంచిర్యాల ప్రతినిధి ,15,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** జిల్లాలో గాలికుంటు వ్యాధి రహిత రాష్ట్రంగా కొనసాగించడానికి సహకరించాలని, గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం కోసం మన రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వ సహాయంతో ప్రతి సంవత్సరము ఆరు నెలలకు ఒకసారి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ చేపట్టిన జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమం ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ గోడప్రతులను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గాలికుంటు వ్యాధి ఒక అంటువ్యాధి అని ఇది కారణం వైరస్ వలన సోకుతుందని మన రాష్ట్రంలో ఎక్కువగా ఓ ఏ హాస్య అనే స్ట్రెయిన్స్ వలన సంభవిస్తుందని, ఈ వ్యాధి సోకడం వలన మరణాల శాతం తక్కువ అయినప్పటికీ పశువుల్లో ఉత్పాదక శక్తి, పునరుత్పత్తి శక్తి సామర్థ్యం కొంటుపడుతుందన్నారు ఈ వ్యాధి తీవ్రత దేశ వారి పశువుల్లో కంటే సంకరజాతి పశువుల్లో ఎక్కువగా ఉంటుందని, మార్చి, ఏప్రిల్, ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో ఎక్కువగా వస్తుందని ఈ వ్యాధి సంభవిస్తే పాడి రైతులకు ఆర్థికంగా ఎక్కువ నష్టం వస్తుందన్నారు. గాలికొంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం కోసం మన రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వం సహాయంతో ప్రతి సంవత్సరము ఆరు నెలలకు ఒకసారి వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడం జరుగుతోందన్నారు . దీనిలో భాగంగా ఈ సంవత్సరం కూడా ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని మన జిల్లాలోని అన్ని గ్రామాల్లో పశు వైద్య బృందాలు ప్రతి గ్రామాన్ని సందర్శించి మూడు నెలల వయస్సు దాటిన గేదె జాతి , అలాగే గోజాతి పశువులకు వ్యాధి నిరోధక టీకాలో ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున రైతు సోదరులు తమ పశువులకు టీకాలు వేయించి గుర్తింపు కోసం చెవిపోగు వేయించి వివరాలు " భారత్ పశుదాన్ యాప్ " లో నమోదు చేసుకొని మన రాష్ట్రాన్ని గాలికుంటు వ్యాధి రహిత రాష్ట్రంగా కొనసాగించడానికి రైతులు సహకరించాలని కోరారు.. ఈ వ్యాధి పశువులకు రాకుండా ఉండాలంటే నివారణ చర్యలను చేపట్టాలని పశువుల పాకలను శుభ్రంగా ఉంచాలని , నాలుగు నెలల వయస్సు దాటిన దూడలకు పెద్ద పశువులకు, చూడి పశువులకు, ఏడాదికి రెండుసార్లు అనగా ఆరు నెలలకు ఒకసారి వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారులు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# బహుముఖ విస్తరణతోనే సింగరేణికి మరో వందేళ్ల భవిష్యత్

**మంచిర్యాల ,15,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** సింగరేణి సంస్థ చరిత్రలో తొలిసారిగా విస్తృత కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. సింగరేణి ఉజ్వల భవిష్యత్, రానున్న రోజుల్లో సంస్థ ఉన్నతికి తీసుకోవాల్సిన వ్యూహాత్మక కార్యక్రమాలపై ఇప్పటి వరకు యూనియన్లు, ఉద్యోగులు, అధికారుల నుంచి విలువైన సూచనలు స్వీకరించిన యాజమాన్యం, ఇప్పుడు విశ్రాంత ఉన్నతాధికారులను కూడా ఇందులో భాగస్వాములను చేస్తూ మేథోమథన కార్యక్రమాన్ని నిర్వహించింది. సింగరేణి భవిష్యత్ ప్రణాళికల్లో అనుభవజ్ఞులైన విశ్రాంత ఉన్నతాధికారుల సూచనలను స్వీకరిస్తూ మేథోమథన కార్యక్రమాన్ని నిర్వహించడం ఇదే తొలిసారి.సింగరేణి సంస్థ భవిష్యత్తులో వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 100 మిలియన్ టన్నుల దిశగా పయనించటానికి భవిష్యత్ ప్రణాళికపై చర్యలను తీసుకోవటానికి సంస్థ సిఎండి ఎన్.బలరామ్ ఆదేశాల ప్రకారం సిపిపి , హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ ల ఆధ్వర్యం లో కార్పొరేట్ పరిధిలోని జనరల్ మేనేజర్ల తో సింగరేణి సంస్థ డైరక్టర్లు , పదవీవిరమణ పొందిన డైరక్టర్లచే కొత్తగూడెం ఇల్లందు క్లబ్ లో బుధవారం ( సిపిపి) ఏ.మనోహర్ అధ్యక్షతన ఒక్క రోజు మేథోమథన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని సింగరేణి సంస్థ ప్రస్తుతం బొగ్గు రంగం లో ఉన్న పోటీ ని తట్టుకుని భవిష్యత్తులో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడానికి , బొగ్గు ఉత్పత్తి మాత్రమే కాకుండా సింగరేణి సంస్థ ని ఇతర రంగాలలోకి విస్తరించటానికి పదవీ విరమణ పొందిన డైరెక్టర్ల , జనరల్ మేనేజర్ల అనుభవాలు, సలహాలు ఎంతో ముఖ్యమని, కావున కంపనీ అభివృద్ధికి తమ అమూల్యమైన సలహాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమములో సింగరేణి డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సింగరేణి సంస్థలో గల భూగర్భ, ఉపరితల గనులలో బొగ్గు ఉత్పత్తి గురించి, థర్మల్ మరియు సౌర విద్యుత్ ఉత్పత్తి మరియు సింగరేణి భవిష్యత్ ప్రణాళికల గురించి ఆయన వివరించారు. అనంతరం సింగరేణి సంస్థలో డైరక్టర్ , జనరల్ మేనేజర్ల స్థాయిలో పని చేసి పదవీవిరమణ పొందిన మాజీ డైరక్టర్లు, సింగరేణి సంస్థ భవిష్యత్తులో 100 మిలియన్ టన్నుల స్థిరమైనలక్ష్య సాధన కొరకు, బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గించటానికి తీసుకొనవలసిన చర్యల గురించి మరియు సంస్థ మనుగడకు బొగ్గు ఉత్పత్తి మాత్రమే కాకుండా ఇతర రంగాలలో కూడా అడుగుపెట్టవలసిన ఆవశ్యకత గురించి డైరక్టర్లకు, అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమానికి సంస్థ డైరక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్(పిపి) కే.వెంకటేశ్వర్లు, డైరక్టర్(పా) గౌతమ్ పోట్రు, డైరక్టర్(ఈఎం) ఎం.తిరుమల రావు, అడ్వైసర్ మినిస్ట్రీ ఆఫ్ కోల్ బి.వీరా రెడ్డి, రిటైర్డ్ డైరక్టర్లు డి.ఎల్.ఆర్.ప్రసాద్, బి.రమేష్ కుమార్, ఏ.మనోహర్ రావు, శ్రీ ఏ.భాస్కర్ రావు, శ్రీ వి.బాల కోటి రెడ్డి, రిటైర్డ్ జనరల్ మేనేజర్లు బి.సికే రెడ్డి, కే.గురవయ్య, కే.వి.సీతారామ రావు, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, కార్పొరేట్ పరిధిలోని అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, సిపిపి మరియు హెచ్ఆర్డి డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.



# పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

✦ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**కాగజ్ నగర్ రూరల్: అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు కొమురం భీమ్ జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం అంకుశపూర్ గ్రామంలో పశు వైద్య ఉపకేంద్రంలో పశు వైద్య – ప్రస్తుత సంపర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమానికి అధికారులతో కలిసి హాజరై పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పశువుల యజమానులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, ఏ ఒక్క పశువు మిగలకుండా టీకాలు వేయించాలని తెలిపారు. పాడి రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం అధిక వర్షాలు కురిసినందున పశువులు వ్యాధులకు గురయ్యాయని, గాలికుంటు వ్యాధి అంటూ వ్యాధి లాంటిదని, ప్రతి ఒక్కరూ తమ పశువులకు



టీకాలు వేసుకోవాలని తెలిపారు. పశువుల యజమానులు తమ పశు వైద్యాధికారుల చరవాణి నెంబర్లు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అనంతరం యజమానులకు పశువులకు బలాన్ని అందించే మల్టీ మిక్స్ పౌడర్ ప్యాకెట్లను అందజేశారు. జాతీయ పశువ్యాధుల నివారణ కార్యక్రమం సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య – పశుసంవర్ధక శాఖ అధికారి డా. సురేష్ కుమార్, వైద్యులు, పశువుల యజమానులు తదితరులు పాల్గొన్నారు

# బంద్ లో పాల్గొందాం ..మన రిజర్వేషన్లు సాధించుకుందాం

✦ ఈనెల 18న "తెలంగాణ బందు" ను జిల్లాలో కూడా విజయవంతం చేయాలి

✦ బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా కమిటీ నాయకులు

**మంచిర్యాల ,15,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** బీసీ రిజర్వేషన్ల పై తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ తెలంగాణ బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 18న మంచిర్యాల జిల్లాలో కూడా " తెలంగాణ బందు " ను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. బందులో పాల్గొందాం మన రిజర్వేషన్లను సాధించుకుందాం అనే నినాదంతో ఈ బందును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీసీ రిజర్వేషన్ సాధన కోసం ఈనెల 18న జరిగే తెలంగాణ బంధు పిలుపు కోసం సమావేశాన్ని మంచిర్యాల పట్టణంలోని చార్వాక ట్రస్ట్ హాల్, రాముని చెరువు దగ్గర, జన్మభూమి నగర్ లో బుధవారం విస్తృత స్తాయి బీసీ సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 70 సంవత్సరాల నుంచి బీసీలు ఈ భారతదేశం లో తమ హక్కుల కోసం పోరాటాలు జరుగుతున్నాయని , ఈ నేపథ్యంలో బిసి రిజర్వేషన్లు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ఎన్నికలకు ముందుకు రావడం వల్ల అగ్రవర్ణాలకు చెందిన రెడ్లు హైకోర్టుకు పోవడం వల్ల రిజర్వేషన్లను నిలుపుదల చేస్తూ " స్టే" ఇవ్వడం



జరిగిందన్నారు. ఈ " స్టే" ను నిరసిస్తూ బీసీల రాష్ట్ర జేఏసీ ఈనెల 18న బందుకు పిలుపు ఇవ్వడం జరిగిందని, ఈ "తెలంగాణ బందు" లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని, అలాగే వ్యాపార వర్గాలు, విద్యాసంస్థలు, ఆటోలు, హెూటల్స్,అందరు పాల్గొని బందుకు సహకరించాలని కోరారు. అదే విధంగా అన్ని రాజకీయ పార్టీలు పార్టీలకు అతీతంగా బంద్ కు మద్దతు తెలిపి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ బందు రేపటి బీసీ బిడ్డల భవిష్యత్తు కోసమని, ఆత్మ గౌరవాన్ని చాటాలని, మరోసారి బీసీల ఐక్యత కోసం రుజువు చేయడానికి కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బిసి సంఘాల నాయకులు వడ్డేపల్లి మనోహర్, నరేడ్ల శ్రీనివాస్, డాక్టర్ నీలకంఠేశ్వరరావు, రామోజీ కొండయ్య, కొండెల్ల శ్రీనివాస్, మార్త మారుతి, సంఘం రాజబాబు కిరణ్, కట్కోజు రమణాచారి, మంథోజు రమేష్, నామాని రాజేష్ , వంశి, సల్మాన్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఘనంగా సల్పలవాగు లో దండారి దర్బార్

**వెంకటాద్రి గుడి కి చేరుకున్న వివిధ గ్రామాల దండారిలు**

**కాసిపేట అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి):** కాసిపేట మండలం లో మండల ఆదివాసులు ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రతియేట సల్పలవాగు లోని వెంకటాద్రి గుడి వద్ద నిర్వహిస్తున్న దండారి దర్బార్ ఉత్సవాల కార్యక్రమాలు బుధవారం సాయంత్రం నుండి మొదలయ్యాయి వారి సంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి జెండా ఆవిష్కరణ చేశారు బుధవారం రాత్రి వివిధ గ్రామాల దండారి లు వెంకటాద్రి గుడి కి చేరుకున్నాయి మండల దండారి లే కాక ఇతర ప్రాంతాల దండారీ జట్లు కూడా దర్బార్ కి చేరుకొని ప్రదర్శించడం జరుగుతుంది దర్బార్ ఉత్సవాలను వీక్షించడానికి ఆదివాసులే కాక సమీప ప్రజలందరూ సల్పల వాగు లో గిరిజనుల గుస్సాడి నృత్యాలను తిలకిస్తారు దర్బార్ నిర్వహణ కమిటీ దండారి బృందాలకు దర్బార్ ఉత్సవాలను తిలకించడానికి రానున్న ప్రజలకు కావాల్సిన సౌకర్యాలు సమకూర్చారు





# మంచిర్యాల జిల్లా వాసులకు అబ్దుల్ కలాం బెస్ట్ టీచర్ అవార్డ్స్

**మంచిర్యాల ,15,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లా వాసులు అబ్దుల్ కలాం బెస్ట్ టీచర్ అవార్డ్స్ లను సాధించారు . హైదరాబాదులోని రవీంద్రభారతిలో అబ్దుల్ కలాం 94 వ జయంతి సందర్భంగా రాష్ట్రంలోని ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను అబ్దుల్ కలాం బెస్ట్ టీచర్ అవార్డ్స్ పేరిట బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ , మంత్రి శ్రీధర్ బాబు డిఆర్డిఓ డైరెక్టర్ సతీష్ రెడ్డి , ట్రస్మ స్టేట్ ప్రెసిడెంట్ ఎస్ ఎన్ రెడ్డి పాల్గొని టీచర్లకు ఘన సన్మానం చేశారు ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ (తవ్వక్కల్ స్కూల్)రామకృష్ణాపూర్, , జుల్ఫేకర్ (హెూలీ ఫెయిత్ స్కూల్), కాంద్రపు తిరుపతి(లేక్ షోర్ స్కూల్) మంచిర్యాల,రేగళ్ల ఉపేందర్ (ఎస్ ఆర్ ఆర్ స్కూల్), అంబాల రాజ్ కుమార్( సృష్టి స్కూల్) నస్పూర్, బి.రాజ్ కుమార్ పటేల్ ( తేజ స్కూల్) జైపూర్, జగన్మోహన్ రెడ్డి (వాగ్దేవి స్కూల్)చెన్నూర్ లు అవార్డులను స్వీకరించారు. ఈ సందర్భంగా బెస్ట్ టీచర్ అవార్డ్స్ లను పొందిన వారిని ట్రస్మ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెత్తుల రాజేంద్ర పాణి అభినందించారు ఈ కార్యక్రమంలో దండ రామకృష్ణ రెడ్డి, శ్యామా సుందర్ రెడ్డి, కమృద్దిన్ ,సుదాం శ్రీనివాస్ , మైదం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారుద

## బంద్ లో పాల్గొందాం ..మన రిజర్వేషన్లు సాధించుకుందాం

**మంచిర్యాల ,15,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** బీసీ రిజర్వేషన్ల పై తెలంగాణ హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ తెలంగాణ బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 18న మంచిర్యాల జిల్లాలో కూడా " తెలంగాణ బందు " ను విజయవంతం చేయాలని బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. బందులో పాల్గొందాం మన రిజర్వేషన్లను సాధించుకుందాం అనే నినాదంతో ఈ బందును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీసీ రిజర్వేషన్ సాధన కోసం ఈనెల 18న జరిగే తెలంగాణ బంధు పిలుపు కోసం సమావేశాన్ని మంచిర్యాల పట్టణంలోని చార్వాక ట్రస్ట్ హాల్, రాముని చెరువు దగ్గర, జన్మభూమి నగర్ లో బుధవారం విస్తృత స్తాయి బీసీ సంఘాల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 70 సంవత్సరాల నుంచి బీసీలు ఈ భారతదేశం లో తమ హక్కుల కోసం పోరాటాలు జరుగుతున్నాయని , ఈ నేపథ్యంలో బిసి రిజర్వేషన్లు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ ఎన్నికలకు ముందుకు రావడం వల్ల అగ్రవర్ణాలకు చెందిన రెడ్లు హైకోర్టుకు పోవడం వల్ల రిజర్వేషన్లను నిలుపుదల చేస్తూ " స్టే" ఇవ్వడం జరిగిందన్నారు. ఈ " స్టే" ను నిరసిస్తూ బీసీల రాష్ట్ర జేఏసీ ఈనెల 18న బందుకు పిలుపు ఇవ్వడం జరిగిందని, ఈ "తెలంగాణ బందు" లో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని, అలాగే వ్యాపార వర్గాలు, విద్యాసంస్థలు, ఆటోలు, హెూటల్స్,అందరు పాల్గొని బందుకు సహకరించాలని కోరారు. అదే విధంగా అన్ని రాజకీయ పార్టీలు పార్టీలకు అతీతంగా బంద్ కు మద్దతు తెలిపి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ బందు రేపటి బీసీ బిడ్డల భవిష్యత్తు కోసమని, ఆత్మ గౌరవాన్ని చాటాలని, మరోసారి బీసీల ఐక్యత కోసం రుజువు చేయడానికి కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బిసి సంఘాల నాయకులు వడ్డేపల్లి మనోహర్, నరేడ్ల శ్రీనివాస్, డాక్టర్ నీలకంఠేశ్వరరావు, రామోజీ కొండయ్య, కొండెల్ల శ్రీనివాస్, మార్త మారుతి, సంఘం రాజబాబు కిరణ్, కట్కోజు రమణాచారి, మంథోజు రమేష్, నామాని రాజేష్ , వంశి, సల్మాన్, అఖిల్ పాల్గొన్నారు.



# ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర పౌరసరఫరాలు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**



**కాగజ్ నగర్ రూరల్ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి :** 2025-26 ఖరీఫ్ సంబంధిత వరి ధాన్యం కొనుగోలు కొరకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని సచివాలయం నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, పౌరసరఫరాలు, వ్యవసాయ, రవాణా, ఎఫ్. సి. ఐ. శాఖల కమిషనర్లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాలు, మార్కెటింగ్, సహకార, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ, రవాణా, పోలీస్ శాఖల అధికారులతో ఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ 2025 - 26 సీజన్ వరి ధాన్యం కొనుగోలు కొరకు అవసరమైన ఏర్పాటు చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల 342 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

**కొమురం భీమ్ ఆసిఫాబాద్**

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనం సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ 2025- 26 సీజన్ లో 44 వేల మెట్రిక్ టన్నుల వరిధాన్ని దిగుబడి వచ్చే అవకాశం ఉందని, జిల్లాలో 40 కొనుగోలు కేంద్రాలు (ఐ కె పి ఆధ్వర్యంలో 22, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో 18) ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ నెల 24వ తేదీలోగా అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, దాదాపు 30 వేల మెట్రిక్ టన్నులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. వరి ధాన్యం ఏ గ్రేడ్ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, గన్ని సంచులు, ప్యాడి క్లీనింగ్ యంత్రాలు, డ్రయర్స్, తేమ యంత్రం, టాబ్ మిషన్లు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. హార్వెస్టర్ వాహనాల యజమానులతో సమావేశం నిర్వహించి, వ్యవసాయ శాఖ, కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత అధికారుల సమన్వయంతో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో వరి కొనుగోలు కార్యక్రమం చేపడతామని తెలిపారు కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్, వ్యవసాయ శాఖ అధికారి వెంకటి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తరావు, పౌరసరఫరాల శాఖ అధికారులు స్వామి, సాదిక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న అబ్దుల్ అజీజ్

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 15(ప్రజాజ్యోతి):** మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 94 వ జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ రవీంద్రభారతిలో కలం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను అబ్దుల్ కలాం బెస్ట్ టీచర్ అవార్డ్స్ పేరిట సన్మానించారు. రామకృష్ణాపూర్ పట్టణంలో గత 20 సంవత్సరాలుగా విద్యారంగంలో సేవలు అందించిన తవక్కల్ విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఎంపికయ్యారు. బుధవారం హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును తెలంగాణ గవర్నర్ విష్ణుదేవ్ వర్మాజీ చేతుల మీదుగా అబ్దుల్ అజీజ్ కు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా తవక్కల్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అబ్దుల్ అజీజ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మారుమూల గ్రామాలలో సెల్ సిగ్నల్ సేవలను విస్తరించాలి

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

**కాగజ్ నగర్ రూరల్: అక్టోబర్ 15 (ప్రజా జ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని మారుమూల గ్రామాలలో సెల్ సిగ్నల్ సేవలను విస్తరించాలని కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో భారత్ సంచార నిగం లిమిటెడ్, జియో, ఎయిర్ టెల్ సంస్థల ప్రతినిధులతో సెల్ టవర్ల ఏర్పాటు, సిగ్నల్స్ విస్తరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ప్రతి మారుమూల ప్రాంతాలకు సిగ్నల్స్ అందే విధంగా సేవలను విస్తరించాలని, చాలా గ్రామాలలో పూర్తి స్థాయిలో సేవలు అందడం లేదని తెలుపుతూ ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు వస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, చేయూత పింఛన్ల, సన్న బియ్యం కార్యక్రమాలు సిగ్నల్స్ తో ముడిపడి ఉన్నాయని, పూర్తి స్థాయిలో సేవలు అందించేందుకు సిగ్నల్స్ సామర్థ్యాన్ని మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు కార్యక్రమంలో కలెక్టర్ రేట్ పర్యవేక్షకులు శశిధర్, బిఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్టెల్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు



# సహ చట్టం అమలు, బలోపేతంపై జిల్లా కలెక్టర్ సానుకూల స్పందన

**ఆసిఫాబాద్, అక్టోబర్ 16 (ప్రజాజ్యోతి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆర్టిఐ వారోత్సవాలను పునస్కరించుకొని మర్యాద పూర్వకంగా కలిసి సమాచార హక్కు చట్ట బలోపేతం కొరకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొండగుర్ల కమలాకర్ మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం జిల్లా మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో (గ్రామపంచాయతీ స్థాయి వరకు) సమాచార బోర్డులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని, సమాచార హక్కు చట్టం సెక్షన్ 4(1) (బి) ప్రకారం స్వచ్ఛందంగా వెల్లడించాల్సినా సమాచారం ప్రజలకు అందుబాటులో ఉంచాలని, సమాచార హక్కు చట్టం సెక్షన్ 26 ప్రకారం ప్రజలకు శాఖ పరమైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మరియు ముఖ్యంగా సమాచార హక్కు చట్టం దరఖాస్తుదారులకు కార్యకర్తల రక్షణకు సంబంధించిన మెమో నెంబర్ 33086 సమర్థవంతంగా అమలు చేయాలని విన్నవించారు. దరఖాస్తు దారుల వివరాలు బహిర్గతం కాకుండా చూడాలని, దరఖాస్తుదారులకు చట్ట ప్రకారం గడువులోపు సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ శాఖల పరంగా సహ చట్టంపై జిల్లా డివిజన్ మండల స్థాయిల్లో నిర్వహించే ఆర్టిఐ కార్యక్రమాలకు సొసైటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలని కోరారు.



# ఐక్యరాజ్యసమితి ఆర్థిక పరిస్థితి, శాంతి భద్రతా కార్యకలాపాల నిధులపై విస్తృత చర్చలు

**✦ పాల్గొన్న పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ కృష్ణ**

**మంచిర్యాల ,15,అక్టోబర్ (ప్రజాజ్యోతి ):** భారత దేశానికి చెందిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ సహా, ఐక్యరాజ్యసమితి చైర్పర్సన్ శ్రీమతి జూలియానా గాస్పర్ రుయాస్, ఐక్యరాజ్యసమితి అసిస్టెంట్ సెక్రటరీ మరియు జనరల్ ఫర్ ఫైనాన్సు అండ్ బడ్జెట్ మరియు కంట్రోలర్ చంద్రమౌళి రామనాథన్ ల తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఐక్యరాజ్యసమితి ఆర్థిక పరిస్థితి, ముఖ్యంగా శాంతి భద్రతా కార్యకలాపాల నిధులపై విస్తృత చర్చలు జరిగాయి. భారత ప్రతినిధులు ప్రపంచ శాంతి పరిరక్షణలో భారతదేశం పోషిస్తున్న కీలక పాత్రను పునరుద్ఘాటిస్తూ, ఐక్యరాజ్యసమితి వ్యవస్థల్లో పారదర్శకత, బాధ్యత, సమర్థత వంటి అంశాలపై తమ సూచనలు అందించారు. ఈ సమావేశం ద్వారా అంతర్జాతీయ ఆర్థిక, పరిపాలనా వ్యవహారాల్లో భారతదేశ స్వరాన్ని మరింత బలంగా ప్రతిధ్వనింపజేసే దిశగా మరో ముఖ్యమైన అడుగు పడింది.